


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
అక్టోబరు 17, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించండి

కాంగ్రెస్ అభ్యర్థి స్రవంతి.. మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం



7లో

## తెలంగాణ అభివృద్ధి గురించే మునుగోడు ఎన్నికలు కీలకం

కేసీఆర్ కుటుంబానికి కర్రు కాల్చి వాత పెట్టాలి

కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి



4లో



## రాజగోపాల్ ను అడ్డుకోవడంలో అంతర్యం ఏమిటి?

**ప్రచారంలో ఎక్కడిక్కడ అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతల వ్యూహాలు**

**బిజెపి గెలుపు ఖాయమనే తెలిసే... టిఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి ఆడుతున్న నాటకం**

**సంస్థాన్ నారాయణపురం బిజెపి నాయకుడు బద్దుల మురళీకృష్ణ యాదవ్**

**(ఉప్పల వెంకటేష్, వార్త మిర్రర్ ప్రతినిధి )**

మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోవడం వెనుక ఆయన్ని అప్రతిష్ట పాలు చేసే కుట్ర ఉందా?, ఉద్దేశపూర్వకంగానే రాజగోపాల్ రెడ్డి ని అడ్డుకునేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నిస్తున్నారా?? అంటే అవుననే బిజెపి శ్రేణులు సమాధానం చెబుతున్నాయి. రాజగోపాల్ రెడ్డి గెలుపు దాదాపు ఖాయమ న్న వాదనలు వినిపిస్తున్న నేపథ్యంలో అధికార టీఆర్ఎస్ తో కలిసి, కాంగ్రెస్ పార్టీ ఈ కుట్రకు తెర లేపిందని కమలనాథులు విమర్శిస్తున్నారు. నిన్న , మొన్నటి వరకు స్తబ్దుగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు ఒక్కసారిగా రాజగోపాల్ రెడ్డి ని ప్రచార పర్వంలో అడ్డుకోవడం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రజలందరికీ తెలుసునని వారు అంటున్నారు. అధికార పార్టీ టిఆర్ఎస్ పార్టీ ఎత్తుగడను, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అమలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. బిజెపి అభ్యర్థిగా రాజగోపాల్ రెడ్డి కి ప్రజల నుంచి లభిస్తున్న అనూహ్య ఆదరణతో తమ ఓటమి ఖాయమని తెలిసే అధికార టిఆర్ఎస్, కాంగ్రెస్ తో కలిపి ఈ కుట్రకు పథక రచన చేసిందని మండిపడుతున్నారు. ఓ 10 మంది కార్యకర్తల గుంపును తయారుచేసి రాజగోపాల్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేయించి, నియోజకవర్గ వ్యాప్తంగా ఆయనకు వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్న సంకేతాలను తమ అనుకూల మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని చూస్తున్నారని, కానీ చైతన్యవంతులైన మునుగోడు ప్రజలేమి అంత అమాయకుల కారని అంటున్నారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు ఇప్పటికే తాము ఎవరిని గెలిపించాలో డిసైడ్ అయిపోయారని బిజెపి శ్రేణులు చెబుతున్నాయి. టిఆర్ఎస్ అభ్యర్థిగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని ఖరారు చేసినప్పుడే, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం ఖాయమైందని... ఇక పోలింగ్ జరిగి సాంకేతికంగా విజయం సాధించడమే తరువాయని అంటున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కుల మతాలకతీతంగా ప్రజలంతా, మనసున్న మనిషి రాజగోపాల్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తున్నారని తెలిపారు. ఇక సొంత పార్టీ నేతలతో నే వ్యతిరేకతను ఎదుర్కొంటున్న కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ఏమి చేయాలో పాలు పోని పరిస్థితి నెలకొక, ఉప ఎన్నికలలో ఓటమి కళ్ళ ముందు కనిపిస్తుండడంతో కాంగ్రెస్ తో కలిసి

(మిగతా 7వ పేజీలో)



### బీజేపీకి ఓటేస్తే మోటార్లకు మీటర్లే..: ఎర్రబెల్లి

చండూరు : బీజేపీకి ఓటు వేస్తే రైతుల మోటార్లకు మీటర్లు పెడతారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మతం పేరుతో ప్రజల్లో చిచ్చుపెడుతూ దేశంలో అల్లర్లకు పాల్పడే వారిని నమ్మొద్దన్నారు. నల్లగొండ జిల్లా చండూరులో ఆదివారం టీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆకలిచావుల తెలంగాణను ఎనిమిదేళ్లలో సీఎం కేసీఆర్ అన్నపూర్ణగా మార్చారని కొనియాడారు. కాంగ్రెసకు ఓటు వేస్తే పరోక్షంగా బీజేపీకి వేసినట్లేనని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.

## పార్టీ మారాలని పోలీసులతో బెదిరిస్తున్నారు

మా నేతలను కొని.. నన్ను ఒంటరిని చేశారు: రాజగోపాల్‌రెడ్డి

మూడేళ్లుగా అభివృద్ధికి నిధులు ఇవ్వమని అడిగితే కనీసం స్పందించలేదు



చండూరు, అక్టోబరు 16: తన చుట్టూ ఉన్న నాయకులు, ప్రజాప్రతినిధులను టీఆర్ఎస్ నేతలు సంతలో పశువుల్లా కొనుగోలు చేసి అభివృద్ధికి ఆటంకం కలిగించారని మునుగోడు బీజేపీ అభ్యర్థి, తాజా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆదివారం రాత్రి చండూరు చౌరస్తాలో ఆయన మాట్లాడారు. మునుగోడు ప్రజలను ఎన్ని ప్రలోభాలు పెట్టినా టీఆర్ఎసను నమ్మే పరిస్థితిలో లేరని, వారంతా బీజేపీ వైపే చూస్తున్నారని అన్నారు. బీజేపీ నేతలను, కార్యకర్తలను పార్టీ మారాలని పోలీసులతో టీఆర్ఎస్ బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. మునుగోడును దత్తత తీసుకుంటానన్న కేటీఆర్... తాను మూడేళ్లుగా అభివృద్ధికి నిధులు ఇవ్వమని అడిగితే కనీసం స్పందించలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పని చేస్తున్న సమయంలో పార్టీ ఫండ్ కావాలని అడిగితే కేసీఆర్, కేటీఆర్, కవితలకు తాను కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం చేశానన్నారు. "అభివృద్ధి అంటే సిరిసిల్ల, గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాలకే పరిమితమా? మునుగోడు నియోజకవర్గానికి నిధులు ఎందుకివ్వరు" అని రాజగోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ ఉప ఎన్నికలు జరిగినా బీజేపీకి ప్రజలు పట్టం కడుతున్నారని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చట్టసభల్లో ప్రశ్నించే గొంతు లేకుండా ప్రతిపక్ష ఎమ్మెల్యేలను తమ పార్టీలోకి చేర్చుకుని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. పార్టీ మారితే తప్ప అభివృద్ధి చేయలేరా అని ప్రశ్నించారు.

## రాజగోపాల్ రెడ్డీ గారూ... నాకు అవకాశం ఇవ్వండి

### మునుగోడును మరో అమెరికా చేస్తా: కేఏ పాల్



చండూరు, అక్టోబరు 16: 'రాజగోపాల్ రెడ్డి గారూ.. మునుగోడు ఉప ఎన్నికలో నాకు మద్దతు ఇవ్వండి. 60 నెలల్లో ఎవరూ చేయలేనంత అభివృద్ధిని ఆరు నెలల్లో చేసి చూపిస్తా' అని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. నల్లగొండ జిల్లా మునుగోడు ఉప ఎన్నికలో ప్రజాశాంతి పార్టీ తరఫున కేఏ పాల్ వేసిన నామినేషన్ తిరస్కరణకు గురైంది. దీంతో ఇండిపెండెంట్‌గా వేసిన నామినేషన్‌తో ఆయన బరిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులతో మాట్లాడేందుకు ఆదివారం ఆయన చండూరు వచ్చారు. బీజేపీ అ?భ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రచారం నిర్వహిస్తుండగా, అక్కడికి వచ్చి ఆయనను ఆలింగనం చేసుకుని మాట్లాడారు. కేఏ పాల్‌ను చూడగానే బీజేపీ కార్యకర్తలు కేరింతలు కొడుతూ జై బీజేపీ అంటూ నినాదాలు చేశారు. బీజేపీ కార్యకర్తలతో కలిసి కేఏ పాల్ కొంతదూరం నడిచారు. అనంతరం ఎన్నికల అధికారిని కలవడానికి వెళ్లారు. ఆదివారం సెలవు కావడంతో అధికారులు లేకపోవడంతో ఆయన విలేకరులతో మాట్లాడారు. తనకు మద్దతు ఇవ్వాలని తమ్ముడు రాజగోపాల్ రెడ్డిని కోరానన్నారు. తనను గెలిపిస్తే మునుగోడును రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎసలు ఓట్లను కొనుక్కుంటున్నాయని విమర్శించారు. ఒకప్పుడు అడవిగా ఉన్న హైదరాబాద్‌ను తనే అభివృద్ధి చేశానన్నారు. మునుగోడును మరో అమెరికా చేస్తానన్నారు. ఇక్కడ కులగజ్జి, కుట్రలు, కుతంత్రాలు పోవాలంటే ప్రజాశాంతి పార్టీని గెలిపించాలన్నారు. ఆరు నెలల్లో ఏడు వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.



7లో

### 19న బీజేపీలోకి బూర నర్సయ్యగౌడ్

ఢిల్లీలో ముఖ్య నేతల సమక్షంలో చేరిక

నేడు ఆయన ఇంటికి పార్టీ కీలక నేతలు

20 నుంచి మునుగోడులో విస్తృత ప్రచారం

నిజాలను నిర్భయంగా చెప్పేందుకు... అవినీతి, అక్రమాల గుట్టు విప్పేందుకు... ప్రజా సమస్యల పరిష్కారానికై, రాజకీయ నాయకులు తెర వెనుక బాగోతాలను తేట తెల్లం చేసేందుకు... మీ ముందుకు వస్తున్న

వార్త మిర్రర్ న్యూస్ ఛానల్

ఆదరించండి... ఆశీర్వదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జీ

919949222450

# టిఆర్ఎస్ మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో కప్పాటి పాండురంగారెడ్డి



రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ మునుగోడు ఉప ఎన్నకలు జరుగుతున్న నియోజకవర్గలోని పసునూరు గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి నియోజకవర్గం ఉపాధ్యక్షుడు గంగాపురం లక్ష్మీనరసింహ రెడ్డి, నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి అందుగుల సత్యనారాయణతో కలసి ప్రచారం నిర్వహించారు. ఉప ఎన్నికల ప్రచారంలో పాండురంగా రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు ఓట్లు అడిగేముందు తెలంగాణ కు,మునుగోడుకు చేసిన మేలుఎందో అడగాలని ఓటర్లను పాండురంగా రెడ్డి కోరారు. బీజేపీ అభ్యర్థి కోమటి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం నుంచి 2018 ఎన్నికల్లో మోసపూరిత హామీలు, అబద్ధపు ప్రచారాలతో గెలిచి, ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయకుండా నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన రాజగోపాల్ రెడ్డి నాలుగు సంవత్సరాలు ఎమ్మెల్యేగా పదవిలో కొనసాగి వేల కోట్ల రూపాయల కాంట్రాక్టు పొందేందుకు స్వలాభం కోసం ఉప ఎన్నికలు వచ్చేలా చేసిన రాజగోపాల్ రెడ్డిని అడగాలని ఓటర్లను కోరారు.

## టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని గెలిపించండి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ మునుగోడునియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీ 17 &1 8వ వార్డులో మునుగోడు ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటు వేసి, టి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎల్.బి.నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్థానిక తెరాస మరియు సి.పి.ఐ. నాయకులు కలిసి ప్రచారం నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ తెరాస నాయకులు, ఎల్.బి.నగర్ తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## జడ్పీటీసి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మేల్యే సంజయ్

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 16 : చింతకుంట గ్రామానికి చెందిన కథలాపూర్ జడ్పిటిసి నాగం భూమయ్య కూతురు వస్మిత ఇటీవలే మరణించగా బాధిత కుటుంబ సభ్యులను పరమర్శించి,ఓదార్చిన జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్.వారి వెంట జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు సీనియర్ నాయకులు డాక్టర్ అనుపరావు,ఎంపిటిసి ల ఫోరం అధ్యక్షులు బొడ్డు బాలు,వైస్ ఎంపీపీ కిరణ్ రావు,కో ఆప్షన్ సభ్యులు ఎండీ రఫీ,సాగర్ రావు,దేవేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,చిన్న భూమ రెడ్డి తదితులున్నారు..



## నూతన సీసీ కెమెరాలను ప్రారంభించిన సుధీర్‌రెడ్డి

రంగారెడ్డి జిల్లా. వార్త మిర్రర్ ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ లోని సూర్య నగర్ కాలనీ(ఈస్ట్) సంక్షేమ సంఘం వారు తమ కాలనీలో సొంతంగా ఏర్పాటు చేసుకున్న 30 సి.సి నూతన కెమెరాలను గౌరవ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి,హయత్ నగర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు,సబ్ ఇన్స్పెక్టర్ నర్సింహా,మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ తెరాస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్, రాకేశ్ మరియు కాలనీ వాసులు యాదగిరి చారి, యాదగిరి గౌడ్,యాదగిరి రెడ్డి,యాదయ్య గౌడ్, జ్యోతిశ్వర్ గౌడ్,దశరథ్ రెడ్డి,సంపత్ కుమార్ గార్లు మరియు పాల్గొన్నారు.

## 20వ పద్మశాలి దసరా మేళా సమ్మేళనంలో పాల్గొన్న ముద్ద గౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్



రంగారెడ్డి జిల్లా. హస్తినాపురం వార్త మిర్రర్ మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని జింకల పార్కులో పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో 20వ పద్మశాలి దసరా మేళా సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు ఈటెల రాజేందర్, శాసనమండలి సభ్యులు ఎల్.రమణ తో కలిసి బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ బి.సి లు ఐక్యతతో రాజకీయంగా అభివృద్ధి చెందాలని కోరారు. అందరికీ దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వాహకులు లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, ఎల్బీనగర్ సర్కిల్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, చైర్మన్ బూరుగు తులసీదాస్ నేత, మాజీ కౌన్సిలర్ ఉమా శ్రీనివాస్, రాపోలు సుధాకర్, జెల్ల నరేందర్ నేత, సరస్వతి,స్వప్న గద్దాసు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన కార్పొరేటర్ సుజాత నాయక్

హసనాపురం డివిజన్ పరిధిలోని ఇంద్రప్రస్థ కాలనీ వార్డు కార్యాలయంలో నూతనంగా ఎన్నుకోబడిన ఇంద్రప్రస్థ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేజ్ 2 సంక్షేమ సంఘం అధ్యక్షులు గోలి ప్రతాపరెడ్డి జనరల్ సెక్రెటరీ మోహన్ గౌడ్ సంక్షేమ సంఘం నాయకులు కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది వారి కాలనీలో ఉన్న సమస్యలను కార్పోరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది ముఖ్యంగా జడ్పీ రోడ్ నుంచి కాలనీలో కీ పెద్ద వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది కమ్యూనిటీ హాల్ చుట్టూ మెస్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల్సిందిగా హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ద్వారా అందుతున్న నల్ల నీళ్లను కొంత సమయం పెంచాల్సిందిగా కోరడం జరిగింది దీనికి స్పందించిన కార్పొరేటర్ గారు తక్షణమే అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ప్రతాపరెడ్డి జనరల్ సెక్రెటరీ మోహన్ గౌడ్ దామోదర్ రెడ్డి నాగార్జున అంజన్ రెడ్డి భారతీయ రాష్ట్ర సమితి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి కిట్టు యాదవ్ మొదిలి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మునుగోడులో ఆమనగల్ టిఆర్ఎస్ నేతల ప్రచారం

## ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

అమంగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 16 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపుమేరకు బయలుదేరిన ఆమనగల్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ నేతలు మునుగోడు ప్రచారానికి బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్. జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్ . అమంగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. మాజీ వార్డ్ నెంబర్ వాస్తుల సాయిలు. మాజీ వార్డ్ నెంబర్ జంతుక అల్లాజీ. ఎంపీటీసీ పోలేపల్లి కుమార్. వడ్డేమోని శివకుమార్. లండన్ యాదగిరి. వడ్డే చిన్న. వస్తువుల శేఖర్. నాగిల్ల ఆనంద్. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## బాలస్వామి కుటుంబానికి అండగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 16 : నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామానికి చెందిన మోక్తాల బాలస్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల ఆర్థిక సహాయం చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేణుక బాలస్వామి ఉపసర్పంచ్ తిప్పరాజు నాగ రాజు, వార్డు సభ్యులు రవి,భీమయ్య, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు,గణేష్, హసన్, షఫీ,నిరంజన్, మహిమూద్,గ్రామస్తులు పాల్గొన్నారు.



## నిరుపేదలకు వరం సీఎం సహాయ నిధి: సర్పంచ్ కస్తూరి మంజుల

యాదాద్రి వార్త మిర్రర్ :భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో బస్వాపురం గ్రామానికి చెందిన ఉడుత లక్ష్మయ్య కు 61000/. కోయగూరి సునీత కి 30,000 / సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన గ్రామ సర్పంచ్ కస్తూరి మంజుల గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుత రామచంద్రయ్య కార్యదర్శి మర్రి వెంకటేశం మండల పార్టీ ఉపాధ్యక్షులు 8న సత్యనారాయణ ఉచిత శ్రీశైలం రాసాల శ్రీశైలం మచ్చ వెంకట్ నర్సు పాల్గొన్నారు

# కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ జాబ్‌మేళా

## 18 వెయ్యిల మందికి ఉద్యోగాలు

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణలో నిరుద్యోగాన్ని తగ్గించేందుకు తన వంతుగా కృషి చేస్తోంది కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎంపీ,భువనగిరి ఆధ్వర్యంలో ఈ ఫౌండేషన్ జాబ్ మేళా నిర్వహిస్తూ నిరుద్యోగులకు ఆశాకిరణంగా మారింది. తాజాగా 15, 16 తేదీల్లో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చింది. రెండు రోజులపాటు నిరుద్యోగులు భారీగా తరలివచ్చారు. మొదటి రోజు దాదాపు 45,000వేలకు పైగా అభ్యర్థులు రాగా 14,000 వేల మందికి పైగా ఉద్యోగాలు సాధించారు. ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన ఓ బీటెక్ విద్యార్థికి ఫ్యాక్ట్ సెట్ అనే కంపెనీ 9 లక్షల రూపాయల భారీ ప్యాకేజ్ ఆఫర్ చేసింది. రెండో రోజు కూడా భారీ సంఖ్యలో అభ్యర్థులు వచ్చారు. 15,000వేలకు పైగా అభ్యర్థులు రాగా 4,000వేల మందికి పైగా ఉద్యోగాలు సాధించారు. రెండు రోజుల్లో మొత్తం 18,000వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా చేసింది కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓయూ వైస్ ఛాన్సలర్ రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ఈ పోటీ కాలంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే విద్యార్థులు తమలోని ప్రత్యేక నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని సూచించారు. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సేవలను కొనియాడారు.



ఇక చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొని మంచి అవకాశాలు సాధించారని చెప్పారు. రాష్ట్రంలో నిరుద్యోగాన్ని తగ్గించేందుకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఉద్యోగాలు కల్పిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో ఇలాంటివి మరిన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ జాబ్ మేళాలో పాల్గొన్న అభ్యర్థులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ప్రతీక్ ఫౌండేషన్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## లింగరాజు పల్లి గ్రామ యువకులు బూడిద బిక్షమయ్యగౌడ్ సమక్షంలో బిజెపిలో చేరిక

యాదాద్రి వార్త మిర్రర్ : ఆత్మకూర్ మండల్ లింగరాజుపల్లి గ్రామస్థులను బీజేపీ పార్టీ లోకి కండువా కప్పి ఆహ్వానిస్తున్న బూడిద బిక్షమయ్య గౌడ్ ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం ప్రజా ప్రతినిధులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరం వల్ల ప్రజలకు ఎంతో మేలు

## బిజెపి నాయకులు మురళీధర్‌రావు



వార్తా మిర్రర్, మల్కాజ్గిరి : ఉచిత వైద్య శిబిరాల వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని బిజెపి మధ్య ప్రదేశ్ ఇంచార్జ్ మురళీధర్ రావు పేర్కొన్నారు. ఆదివారం మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్లోని జనప్రియ అపార్ట్మెంట్ ప్రాంతంలో బిజెపి నాయకుడు, జన్ ఔషధీ కేంద్రాల నిర్వహకులు, ఓపెన్ స్వచ్ఛందసంస్థ అధ్యక్షులు గోపు రమణారెడ్డి మరియు జి ఎన్ ఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అల్వాల్ మరియు మెడి విజన్ ఐ హాస్పిటల్ , జనప్రియ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. వైద్య శిబిరాన్ని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మధ్యప్రదేశ్ ఇంచార్జ్ మురళీధర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీధర్ రావు మాట్లాడుతూ వైద్య శిబిరాల వల ప్రజల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం నరేంద్ర మోడీ తీసుకొచ్చిన జన ఔషధ కేంద్రాల గురించి వివరించటం ద్వారా 50 నుండి 90 శాతం ప్రజల కు మందులు అతి తక్కువ ధరలకు లభిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే దేశంలో తొమ్మిది వేల షాపులు ఉన్నాయని మల్కాజిగిరి నియోజకవర్గం లో గోపు రమణారెడ్డి 25 కేంద్రాలు ఏర్పాటుచేసి అతి తక్కువ ధరలకే ప్రజలకు మందులు అమ్ముతున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఈ స్కీము యొక్క ఉపయోగాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని మురళీధర్ రావు కోరారు. ఈ క్యాంపులో దాదాపు 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు సత్యనారాయణ బాబు కరుణశ్రీ , హౌ దిస్ మిశ్రా, ఠాకూర్, డీకే సింగ్ , జనప్రియ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమణారావు, శ్రీనివాసరావు, ప్రకాష్ చౌదరి, కరుణశ్రీ కోళ్ల, కౌశిక్ యాదవ్, బి ఎస్ ఉదయ ప్రకాష్, రుద్రరాజు నాగరాజు, డి వినోద్, కృష్ణ చారి, యేల్లేష్ గౌడ్, రాజి రెడ్డి నిఖేష్ పాల్గొన్నారు.



## అట్టహాసంగా ప్రారంభమైన తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం

యాదాద్రి వార్త మిర్రర్ : మహబూబ్ నగర్ జిల్లా, దేవరకద్ర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం, కుల గురుదేవులు శ్రీ భగిరత మహర్షి పూజ తదనంతరం, రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర. అధ్యక్షతన ప్రారంభం అయ్యింది. ఈ సమావేశంలో అధ్యక్షులు శ్రీ ముత్యాల హరికిషన్ సగర ప్రధానకార్యదర్శి గౌరక్కా సత్యం సగర కోశాధికారి నలబాల బిక్షపతి , రాష్ట్ర ముఖ్య సలహాదారులు, రాష్ట్ర కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు వివిధ జిల్లాల పదాధికారులు, మహిళా సంఘం అధ్యక్షులు మహేశ్వరి సగర ప్రధాన కార్యదర్శి స్రవంతి సగరయువజన సంఘం అధ్యక్షులు సతీష్ సగర కోశాధికారి రాము సగర వివిధ రాజకీయ పార్టీలలో కీలకంగా ఉంటూ, ప్రజా ప్రతినిధులుగా ఉన్న నాయకులు మరియు ఇతర రాష్ట్ర,జిల్లా మండల నాయకులు, యువనాయకులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించిన ఐక్యత ఫౌండేషన్

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 16 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో గట్టుఇప్పలపల్లి గ్రామంలో నిరుపేదలకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అండగా నిలిచాడు గత కొన్ని రోజుల క్రితం కొల అంజయ్య మరణించడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ యాదవ్ మ్యాక భరత్ రెడ్డి బోయ కిషన్ గ్రామస్తులు మిన్నాల డేవిడ్ రేన్ రెడ్డి 6వార్డు సభ్యులు ముకురాల నరేందర్ గౌడ్ కొండల్ గౌడ్ దేశముని చెన్నయ్య ఇంద్రకంటి శివకుమార్ గౌడ్ రాహుల్ నవీన్ గౌడ్ హబ్బెబ్ చొప్పరి రాజు జంగయ్య కోళ్ల జంగమ్మ పాల్గొన్నారు

## మునుగోడు ప్రచారానికి బయలుదేరిన అమంగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్

ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 16 : రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమంగల్ మున్సిపాలిటీ పరిధి ఆమనగల్ నుండి మునుగోడు ప్రచారానికి బయలుదేరిన టిఆర్ఎస్ నాయకులు ఆమనగల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తోటగిరి యాదవ్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి. గజ్జ నిరంజన్ గౌడ్. పిఎసిఎస్ డైరెక్టర్ ఎనమల్ల రమేష్ వసుప్పుల రంజిత్ కుమార్. తదితరులు మునుగోడుకు బయలుదేరడం జరిగింది





## మునుగోడు ప్రచారంలో ఆమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 16: మునుగోడు నియోజకవర్గం నారాయణపూర్ మండలం జనగామ గ్రామ పంచాయతీలోని టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రచారంలో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపుమేరకు సిపిఐ సిపిఎం నాయకులతో కలిసి ప్రభాకర్ రెడ్డి ప్రచారానికి బయలుదేరిన ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కురుమ సంఘం నాయకుడు అంజయ్యకు తక్షణమే రాజగోపాల్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

### ర్యాకల శ్రీనివాస్. కురుమ సంఘం అధ్యక్షులు

యాదాద్రి వార్త మిర్రర్ : కొత్తగూడెం గ్రామంలో ప్రచారానికి వచ్చిన బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ ప్రతిపక్షంలో ఉండి అభివృద్ధి ఎలా చేస్తావని ప్రశ్నించిన బిసి సామూహిక వర్గం కురుమ నాయకుడు గనం అంజయ్యను వ్యక్తిగతంగా పేరు పెట్టి మీ అంత చూస్తా అంటూ బూతులు తిడుతూ కార్యకర్తలను ఉసిగొల్పి దాడి చేయించిన సంఘటన ను తీవ్రంగా కురుమ సంఘం నాయకులుగా ఖండిస్తున్నాం తక్షణమే అంజయ్యకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్షమాపణ కోరాలని లేనియెడల నియోజకవర్గంలో ఉరుమలని ఏకం చేసి నిరసన కార్యక్రమాలు చేస్తామని రాజగోపాల్ రెడ్డిని హెచ్చరించారు



# తేజస్విని కుటుంబాన్ని ఆదుకున్న బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు మండలం మందనపల్లి గ్రామానికి చెందిన చెడదీపు తేజస్విని(పద్మశాలి)కి సంబంధించిన తల్లి తండ్రులు శోభ-పురుషోత్తం అనారోగ్య భారినపడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు.తండ్రి పురుషోత్తం 6నెలల నుండి పక్షవాతం రావడం తో,తల్లి బాధ్యతగా మగ్గం నేస్తు కుటుంబాన్ని పోషిస్తున్నారు.అంతలోనే ఆ తల్లికి కూడా గుండె-ఊపిరితిత్తుల సమస్య తో హాస్పిటల్ చికిత్స పొందారు,గ్రామస్థుల ద్వారా సమాచారం తెలుసుకున్న టీపీసీసీ మేంబర్-ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య చెడదీపు తేజస్వినికి బీర్ల నిలయంలో ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంలో వారి కూతురు తేజస్విని బీర్ల అయిలయ్య కి,గ్రామ కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపింది.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు వెంకటశ్వరాజు,మందనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నోముల వెంకటేష్,వార్డు సభ్యులు కడకంచి పద్మ,బూత్ కమిటీ అధ్యక్షుడు రాజు,గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ కడకంచి సోములు, అధ్యక్షుడు ఊట్కూరు అంజయ్య%ఽ%నోముల చంద్రయ్య,ఉపాధ్యక్షులు ధ్యాగల యాదగిరి,ప్రధాన కార్యదర్శి శోకం వెంకన్న,యూత్ నాయకులు సాయికుమార్,ప్రవీణ్ రాజు,సిరిమతి ప్రశాంత్,బీర్ల ఫౌండేషన్ యూత్ ఇంఛార్జి ఊట్కూరి సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా విస్తృతస్థాయి సమావేశం



వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 16: సంయుక్తంగా జగిత్యాల దివ్యాంగుల సంఘం అధ్యక్షులు మాదాస్ ప్రవీణ్ మరియు వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ అబ్దుల్ అజీజ్, ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ కేంద్రంగా జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం. జరిగింది.కార్యక్రమంలో అధ్యక్షులు మాదాస్ ప్రవీణ్,జిల్లా దివ్యాంగులు ఎదుర్కొంటున్న సదరం సర్టిఫికెట్ల సంతకాలు, పాత పెన్షన్ల పంపిణీ, కొత్త పెన్షన్ల సమస్యల అవగాహన, బస్సు పాస్ సమస్యల పైన మరియు 2016 దివ్యాంగుల చట్టంపై అవగాహన చేయడం జరిగింది. తర్వాత సంఘంలో సభ్యత్వ నమోదు చేయడం తో పాటుగా సంగం రిజిస్ట్రేషన్ గురించి నిర్ణయం తీసుకోవడం జరిగింది.భవిష్యత్తులో దివ్యాంగుల హక్కుల పైన సమస్యల పైన ఐక్యంగా ఉద్యమం చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం.జరిగింది.కార్యక్రమంలో సంగం ఉపాధ్యక్షులు రాజయ్య, శేఖర్ ,నరసయ్య కార్యదర్శి రాజేష్ సలహాదారులు హస్గరా?న్ మరియు మండల వికలాంగుల నాయకులు మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# అంగరంగ వైభవంగా జరిగిన దసరా పద్మశాలి మేళా

రంగారెడ్డి అర్బన్ వార్త మిర్రర్ అక్టోబర్ 16: అంగరంగ వైభవంగా దసరా పద్మశాలి మేళా జరిగిందని చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్బీనగర్ చేనేత సంఘం అధ్యక్షులు చెరుకు స్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ యొక్క మేళాకు జంట నగరాల నుంచే కాకుండా జిల్లాల నుంచి కూడా పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో విచ్చేసారని స్వామి తెలియజేశారు పద్మశాలి ప్రముఖుల సంక్షిప్త సందేశాలు, స్త్రీలకు మరియు పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ఉచిత వైద్య శిబిరం వివాహ పరిచయ వేదిక సాంస్కృతిక కార్యక్రమాలు సన్మానాలు పరిశుభ్రకరమైన మంచి రుచికరమైన వనభోజనాలు ఇంకా అనేక ఆసక్తికర అంశాలతో పండగ వాతావరణంలో నీలా కార్యక్రమం జరిగిందని స్వామి తెలియజేశారు యొక్క కార్యక్రమంలో దసరా మేలా కమిటీ చైర్మన్ బురుగు తులసీదాస్ నేత గౌరవ అధ్యక్షులు వేముల రాము నేత అధ్యక్షులు పున్న గణేష్ నేత మరియు ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవ రెడ్డి సుధీర్ రెడ్డి ముద్దగోని లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు



# నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపడమే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం

### జడ్పిటిసి ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 16 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టి ఎల్.ఎల్.బి వరకు చదువుతున్న దర్వల మంజులకు ఇల్లు లేకపోవడంతో చలించిపోయి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చి అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేస్తామనీ మెదక్‌పల్లి మంజుల ఇంటికి వెళ్లి జెడ్పిటిసి ఉప్పల వేంకటేశ్ హామి ఇవ్వడం జరిగింది అలాగే ఇంటి నిర్మాణంలో మేస్త్రీ ఖర్చులకు తలకొండపల్లి సర్పంచ్ లలిత జ్యోతయ్య 50వేల రూపాయలు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్ 50వేల రూపాయలు అలాగే తెలంగాణ ఉద్యమ నారి గాయని గంగా 10వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు రావడం జరిగింది.ఇ సందర్భంలో మీడియాతో మంజుల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...ఈ కార్యక్రమంలో జడ్పిటిసితో పాటు ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్,గాయని రేలారె రేలా గంగా,వైస్ ఎంపీపీ



శ్రీనివాస్ రెడ్డి ,సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవిరఘురాములు,తలకొండపల్లి మండల సర్పంచ్ లలితజ్యోతయ్య, మెదక్‌పల్లి ఉప సర్పంచ్ నరేష్, కో ఆప్షన్ మెంబర్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

# తుర్ధి అంగన్వాడీ పాఠశాల అసాంఘిక కార్యకలాపాలకు నిలవు

వార్త మిర్రర్ ప్రతినిధి, కోరుట్ల 16 : కథలాపూర్ మండలం లోని తుర్ధి గ్రామంలో నాటు సారా ఏరులై పారుతోంది.దీనిని పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.బడి అంటే అబం శుభం తెలియని చిన్నారులు ఉండే గుడి అని అంటారు.బడికి చేరువలో కొందరు నాటు సారా విక్రయిస్తు న్నారు. దీనికి తోడు గ్రామంలోని ఎంపిపీఎస్ పాఠశాలకు అనుసంధానంగా అంగన్వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారు. మూడు సంవత్సరాలు కూడా నిండని చిన్న పిల్లలు మాత్రమే ఈ అంగన్వాడీ కేంద్రంలో అట పాటలతో అడుతూ పడుతూ ఉంటారు.గత కొన్ని సంవత్సరాలుగా ఈ పాఠశాల నిర్మాణం అసంపూర్తిగానే ఉంది.సగభాగం స్టోర్ రూం గా మరియొక సగభాగం పిల్లలు కూర్చోవడానికి వాడుతున్నారు.దీనికి ఎలాంటి తలుపులు లేవు.అదీ కాకుండా ఆదివారం నాటుసారా సేవించే వారికి ఇది ఆప్త బంధువు. సారా ప్రియులు అందులోనే నాటుసారా సేవిస్తున్నారు.అంగన్వాడీ మరియు ఎంపిపీఎస్ పాఠశాల రెండు ఒకే స్థలంలో నిర్వహిస్తున్నారు.శుభ్ర పరిచే వారు లేక పాఠశాల మూత్ర శాలలు దుర్గంధంను వెద జల్లుతున్నాయి.ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి పాఠశాలకు వసతులు కల్పిస్తే కనీసం వాటిని కాపాడుకునే ప్రయత్నం చేయక పోవడం పై తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పడి కైనా అదికారులు స్పందించి పాఠశాలలో సారాయి తాగడంను నిరోదించి , పిల్లల కనీస అవసరాలు తీర్చే మరుగు దొడ్లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి దండ్రులు కోరుతున్నారు.





## మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో బీఎస్పీ అభ్యర్థి శంకరాచారికి మద్దతుగా కల్వకుర్తి నియోజకవర్గం కార్యకర్తలు

వార్తా మిర్రర్ అక్టోబర్ 16 : కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మండలం చింతలపల్లి గ్రామ యువకులు ఈరోజు మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆందోజు శంకరాచారినీ గెలిపించాలని నాంపల్లి మండలం టీ.పి గౌరారంలో పంట పొలంలో పనిచేస్తున్న మహిళల తల్లులను కలిసి బలహీన వర్గాల బిడ్డ ఆందోజు శంకరాచారిని గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ కార్యకర్తలు నియోజకవర్గ ఇన్చార్జి ఎట్టి ఆంజనేయులు అమంగల్ మండల అధ్యక్షుడు కొప్పు శ్రీశైలం తలకొండపల్లి ఇంచార్జ్ చందు చింతలపల్లి బూత్ కమిటీ అధ్యక్షుడు కొప్పు శ్రీకాంత్ ఉపాధ్యక్షుడు హరీష్ కార్యదర్శి కళ్ళేపోగు యాదయ్య కొప్పు శ్రీకాంత్ కార్యదర్శి కొప్పు మల్లేష్ కార్యదర్శి కొప్పు మహేష్ పాల్గొన్నారు.



## విద్యార్థుల క్రమశిక్షణకు కృషి చేయాలి

### విశ్రాంత ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం

### అలరించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ : తెలకపల్లి విద్యార్థుల నైపుణ్య విద్య మరియు క్రమశిక్షణకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2000-2001 పదవతరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ప్రధాన ఉపాధ్యాయులు బాలస్వామి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్య విద్యకు పాటుపడాలని సూచించారు అనంతరం తమకు బోధన చేసిన అప్పటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు అనంతరం పూర్వ విద్యార్థులు తమ తోటి మిత్రులతో అప్పటి భావాలను పంచుకున్నారు ఈ కార్యక్రమంలో విశ్వశాంత (ఎం ఈ ఓ ) ప్రధానోపాధ్యాయులు మోషన్న విశ్రాంత ఉపాధ్యాయులు కాసిం గోవర్ధన్ రెడ్డి బాలకృష్ణ బక్కయ్య సుధాకర్ రెడ్డి శృజ్ఞాన మూర్తి బాలమణి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు






## టిఆర్ఎస్ లో చేరిన ముస్లిం మైనారిటీల కుటుంబాలు

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మండల కేంద్రంలో ముస్లిం మైనార్టీ కుటుంబాలు భారీగా టిఆర్ఎస్ పార్టీలో చేరికలు జరిగాయి.కేసీఆర్ ప్రవేశపెట్టె సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసే అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో హాశం ఫారూకీ అధ్యక్షతన దాదాపు 30 ముస్లిం మైనారిటీ కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమ ప్రేమచందర్ రెడ్డి,పిఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగరెడ్డి,మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, గ్రామశాఖ అధ్యక్షులు సిలివేరు భిక్షం,మైనార్టీ నాయకులు అహ్మద్ ఖాన్,ఖాజా నిజాముద్దీన్,సమీ,అఖిల్ పాల్గొన్నారు

## టిఆర్ఎస్ పథకాలు సైకిల్ పై ప్రచారం

### కేసీఆర్ పై అభిమానంతో ఓ యువకుడు..

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : పుట్టపాక గ్రామ సమీపంలో భద్రాచలం నుండి సైకిల్ పై కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేసేలా సంక్షేమ పథకాల పోస్టర్లను వేసుకొని యువకుడు తిరుగుతూ హల్చల్ చేశాడు.ఆయన అంటే నాకు అభిమానం ఆయన చేస్తున్న పథకాలను రాష్టనికి పరిచయం చేయాలని ప్రచారం చేస్తూ తిరుగుతున్న అన్నారు.కెసిఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలు మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నిక సందర్భంగా రాష్ట్ర మొత్తం సైకిల్ పై ప్రజల్లో తిరుగుతున్న పథకాలు పై అవగాహన కలిపిస్తున్న ప్రస్తుతం మునుగోడు నియోజకవర్గానికి చేరుకొని తిరుగుతున్న అన్నారు.





## టిఆర్ఎస్ లో చేరిన బిజెపి మండల అధ్యక్షుడు

మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు మండల బిజెపి అధ్యక్షుడు పలివెల సర్పంచ్ అయిన గజ్జల బాల రాజు గౌడ్ ఆదివారం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నారా బోయిన రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో మంత్రి జగదీష్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్లో చేరారు ఆయనతో పాటు బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు పె0బర్ల జానయ్య కంబాలపల్లి నరసింహా లు టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు



## కొంపల్లిలో (బీ)టిఆర్ఎస్ అభ్యర్థి కోసం ప్రచారం

మునుగోడు.వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా(బీ)టిఆర్ఎస్ అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ,కొంపల్లి ఎంపిటిసి పరిధి ఇన్చార్జి ,తాత మధు ఆధ్వర్యంలో కొంపల్లిలో ఇంటింటి ప్రచారంతోపాటు వ్యవసాయ కూలీలతో టిఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తు ఓటు వేయాలని అభ్యర్థించారు. మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికలు కేవలం రాజగోపాల్ రెడ్డి స్వార్థం కోసమే వచ్చాయని ఓటర్లకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ లు వీరన్న,ఎడ్ల రామలింగయ్య,చింతల శ్రీను,బోయపర్తి సైదులు,జిడిమడ్ల నితిన్ కుమార్,నామోజు సందీప్,అంబెడ్కర్ తదితరులు పాల్గొన్నారు.



## కడిల్ బాయ్ తండాలో బూత్ సభ్యులతో చర్చించిన డాక్టర్ రవినాయక్

దేవరకొండ అక్టోబర్ 16 వార్త మిర్రర్ : సంస్థాన్ నారాయణపూర్ మండలం కడిల్ బాయ్ తండాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి గెలుపు కొరకు కడీల్ బాయ్ తండాలో ఆదివారం నాడు కార్యకర్తలతో నాయకులతో చర్చించిన బూత్ ఇంచార్జ్ పీసీసీ మెంబర్, దేవరకొండ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రవి నాయక్. ఈ కార్యక్రమంలో తండావాసులకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీలో గెలిపించాలని కోరారు. ప్రతి కార్యకర్త ఒక శక్తి పని చేయాలని, ముఖ్యంగా తండా యువత కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్పతనాన్ని అందరికీ తెలియపరచాలని ఈ మునుగోడు ఉప ఎన్నిక లో యువత ముఖ్యపాత్ర పోషించాలని ఆయన ఆదేశించారు.

## ప్రచారంలో ఇస్త్రీ చేస్తూ మంత్రి హల్‌చల్

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మునుగోడు లో ఉప ఎన్నికల సందర్భంగా మండల కేంద్రంలో ప్రచారంలో ఇస్త్రీ చేస్తు మంత్రి గంగుల కమలాకర్ హల్ చల్ చేసాడు.మంత్రిగా మీ ఇంటింటికి ప్రచారానికి రాలేదు మిలో ఒకడిగా మీ ఇంటికి వచ్చానని.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ప్రచారం నిర్వహించి.టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు అభ్యర్థించారు.లాండ్రీ షాపు వద్ద ఇస్త్రీ చేస్తూ అక్కడే ఉన్న వృద్ధులతో సంభాషించారు.ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం మండల కేంద్రంలో పర్యటించారు.ప్రజలతో మమేకమవుతూ టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, పీఏసీఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డి,గ్రామశాఖ అధ్యక్షుడు భిక్షం తదితరులు పాల్గొన్నారు



# మునుగోడు ప్రజలు కోరుకుంటుంది టిఆర్ఎస్ పార్టీనే..

### కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్




సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు ప్రజలు కోరుకుంటుంది టిఆర్ఎస్ పార్టీ నే అని రోజురోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే, జనగాం ఎన్నికల ఇన్చార్జ్ జైపాల్ యాదవ్ అన్నారు.మండల లోని జనగాం గ్రామంలో ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచార నిర్వహించి అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల మీద కుట్రలు చేయడం విభేదాలు సృష్టించి జనాలను లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం పరిపాలన శాంతి భద్రతో మత కల్లోల లేకుండా సహజవుగా ముందుకు సాగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం చిచ్చుపెట్టి రాజగోపాల్ రెడ్డి ని వాడుకొని కాంట్రాక్టుల కోసం బీజేపీ లో చేరాలని సంబోధించడంతో మధ్యలోనే రాజీనామ చేసిపోయిండని ఎద్దేవా చేశారు.వారి ప్రలోభాలకు ఆశపడి మునుగొడులో అమిషా 500 కోట్లు ఖర్చు పెట్టి గెలుస్తా అని ధీమాతో భ్రమలో ఉండని అన్నారు.అమ్ముడుపోయిన 22 కోట్ల ని ఓటర్ కి ఇవ్వండి ప్రజలు నిన్ను నమ్ముతారని అన్నారు.ప్రజల సమస్యలను ఎనాడన్న గల్లీకి, మండలానికి వచ్చిపోయిన జాడే లేదన్నారు.ప్రజలు నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ఆయన బీజేపీ కి లాలుచ పడి రాజీనామా చేసి ఉప ఎన్నిక తెచ్చిండు.డబ్బులకు ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు.ఎటు పోయినవ్ రాజగోపాల్ రెడ్డి అని గ్రామ గ్రామనా ప్రజలు అడ్డుకోని సరైన బుద్ధి చెప్తున్నారన్నారూ.మత తత్వ పార్టీ అవకాశం ఇవ్వొద్దని జాతీయ స్థాయి నుండి సీపీఐ. సీపీఎం పార్టీ లు మద్దతు తెలిపుతు మిత్రపక్షంగా పనిచేస్తామని అన్నారు. 50 వేలకు తక్కువ కాకుండా భారీ మెజార్టీ తో మా అభ్యర్థి గెలుస్తామన్నారు.బీజేపీ కి కాంగ్రెస్ తగిన గుణపాఠం మా కార్యకర్తలు చెప్తాతారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురుమిద్దె కలమ్మ,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్,ఎంపీటీసీ రాములమ్మ పెంటయ్య, మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్,మండల అధికార ప్రతినిధి గడ్డం ముత్యాలు, వార్డ్ సభ్యులు మంచాల ఏసు, ఐలయ్య,భార్గవి,కొండూరు చంద్రయ్య,బెల్లంకొండ నర్సింహా,బచ్చనబోయిన యాదయ్య,కాశి, నరసింహా, రాజు తదితరులు పాల్గొన్నారు

# మునుగోడు నుండే బిజేపి పతనం

**దేశం నుండి బిజెపి తరిమి కొట్టడం టిఆర్ఎస్ తోనే సాధ్యం**

**తెలంగాణ రాష్ట్రానికి,మునుగోడు కు మోడీ చేసిందేమీ లేదు**

**బిజెపి కుట్ర తోనే మునుగోడు ఉప ఎన్నిక**

**మోడీ ఎజెంట్ అయిన రాజగోపాల్ రెడ్డిర్‌ని తరిమి కొట్టే సమయం ఆసన్నమైంది**

**నాంపల్లి మండలం యస్.లింగోటం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



నాంపల్లి అక్టోబర్ 16 వార్త మిర్రర్ : మునుగోడు నుండే బిజెపి పతనం ప్రారంభం అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం మునుగోడు ఉప ఎన్నికల ప్రచారం సందర్భంగా నాంపల్లి మండలం యస్.లింగోటం గ్రామంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడుతూ..... పచ్చని పల్లెలలో మతాల పేరు తో చిచ్చు పెడుతున్న బిజెపి పార్టీ ని దేశం నుండి తరిమి కొట్టడం టీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం అని ఆయన అన్నారు .మునుగోడు నియోజక వర్గానికి ఉప ఎన్నిక రావడం వెనుక ఉన్న కుట్ర ను ప్రజలు గుర్తించాలని కోరారు. మోడీ కోవర్ట్ గా 18 వేల కోట్లకు అమ్ముడు పోయిన రాజగోపాల్ రెడ్డి వల్లే ఉప ఎన్నిక వచ్చిందన్న వారు తెలంగాణ లో కేసీఆర్ చేపడుతున్న 24 గంటల కరెంట్, ఆసరా పెన్షన్ , మిషన్ కాకతీయ , మిషన్ భగీరద వంటి పథకాలకు నీతి ఆయోగ్ చెప్పినా ఒక్క రూపాయి ఇవ్వని మోడీ కీ 18 వేల కోట్ల తో రాజగోపాల్ రెడ్డి ని కొనుగోలు చేయడానికి మాత్రం పైసలు ఉన్నాయని ఆయన హెద్దేవా చేశారు. మునుగోడు నియోజకవర్గం లో ఫ్లోరోసిస్ నుండి ప్రజలకు విముక్తి కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదే అని అన్నారు. మునుగోడు ఎడారి లా మారుతుందని అంతకు ముందు పాలించిన కాంగ్రెస్ , బిజెపి లను సాక్షాత్తు ఐక్యరాజ్య సమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థలు హెచ్చరించినా పట్టించుకున్న పాపన పోలేదని ఆయన విమర్శించారు.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ సమయం లోనే కృష్ణా నీరు తీసుకురావాలని , ఆ నీటి తోనే ఫ్లోరైడ్ కు విముక్తి అని భావించి , ప్రభుత్వం వచ్చాక మునుగోడు ప్రజల ను ఫ్లోరోసిస్ నుండి విముక్తి కోసం ప్రవేశ పెట్టిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరద పథకం ద్వారా ఇక్కడి నుండే కాక రాష్ట్రం నుండే శాశ్వతంగా ఫ్లోరైడ్ భూతాన్ని పారద్రోలిందని ఆయన అన్నారు. ఈ పథకాలకు సైతం మోడీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని వారు ఆరోపించారు.. మోడీ తన సొంత రాష్ట్రం తో పాటు తమ పాలనలో ఉన్న రాష్ట్ర ప్రజల నుండి తెలంగాణ తరహా రైతు బందు రైతు బీమా , కళ్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ వంటి పథకాల కోసం అక్కడి ప్రజల నుండి వస్తున్న డిమాండ్ లు రోజు రోజు కు అధికమవ్వున్నయని, వాటిని చూసే తెలంగాణ రాష్ట్రం మన ముఖ్యమంత్రి కేసీఆర్ పై మోడీ కక్ష్య కట్టాడని ఆయన తీవ్ర స్థాయి లో విమర్శించారు. మోడీ సొంత రాష్ట్రం లో కూడా నేటికీ ఇస్తున్న పెన్షన్ నెలకు 600మాత్రమే అన్న వారు, నాలుగు ఎకరాలు ఉన్న రైతు నెలకు కడుతున్న కరెంట్ బిల్లు 4వేల రూపాయలు అని అన్నారు.. కరెంట్ బిల్లు లు చెల్లించలేక వేలాది మంది రైతులు తమ భూముల ను అమ్ముకుని అదే భూముల లో కూలీలుగా పని చేస్తున్న దౌర్భాగ్యపు పరిస్థితులు గుజరాత్ లో ఉన్నాయన్నారు. బిజెపి కి ఓటు వేస్తే అటువంటి పరిస్థితులు తెలంగాణ లో కూడా వస్తాయన్న వారు టీఅర్ఎస్ పార్టీ ,ముఖ్యమంత్రి కేసీఆర్ నే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి గురించే మునుగోడు ఎన్నికలు కీలకం

### కేసీఆర్ కుటుంబానికి కర్రు కాల్చి వాత పెట్టాలి



మునుగోడు.వార్త మిర్రర్ : రాష్ట్రంలో కుటుంబ పాలన అంతం చేయాలంటే రాజగోపాల్ రెడ్డి ని గెలిపించాల నీ కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు అనంతరం మునుగోడు మండల కేంద్రంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ అనేక మంది తమ ప్రాణాలు త్యాగం చేస్తే , కేసీఆర్ కుటుంబం ఇప్పుడు రాష్ట్రన్ని ఎళుతున్నా రన్నారు దోచుకున్న డబ్బుతో విమానం కొనే వరకు కెసిఆర్ అవినీతి పెరిగిపోయింది అన్నారు ఇసుక , భూమి , లిక్కర్ స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు తెలంగాణ మొత్తం దోచుకొని ఇప్పుడు ఢిల్లీకి వెళ్లి దోచునేందుకు ప్లాన్ చేస్తున్నారని విమర్శించారు తెలంగాణ మొత్తం కేసీఆర్ కుటుంబానికి బానిసగా ఉండాలన్న కోరిక వారిలో ఉన్నారు నారాయణ ఉందా అని ఎద్దేవా చేశారు నిజాం , రజాకార్ల పాలనను కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు చూపిస్తుందన్నారు కేసీఆర్ కుటుంబం లో బందీగా తెలంగాణ తల్లిని విడిపించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు కేంద్ర ప్రభుత్వం పథకాలను తమ పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నా దౌర్భాగ్య పార్టీ టిఆర్ఎస్ది అన్నారు ఫామ్ హౌస్ నుంచి బయటకు రాని ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు కల్వకుంట్ల కుటుంబం బందీ నుంచి తెలంగాణ ను విముక్తి చేస్తాం అని పునరుద్ఘాటించారు ఆయన వెంట చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తదితరులు ఉన్నారు

# వీరమళ్ల కార్తిక్ గౌడ్ దారేట్...?



**ఏదన్న పార్టీలోకి వెళ్తాడా.**

**ఆయన ఆలోచనతోనే ఏదన్నా పార్టీలో చేరుతాడా..**

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో అన్ని రాజకీయ నాయకులు అభ్యర్థులను ప్రకటించిన తర్వాత గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు కార్యకర్తలను లాగేసుకుంటున్నారు. పార్టీలు బలంగా లేకపోయినా ఇలా నాయకులను తీసుకొని పోయే పరిస్థితిల్లో ఉన్న ఈ రోజుల్లో నాయకులు మునుగోడు నియోజకవర్గం మండలంలోని గుడిమల్కాపురం గ్రామానికి చెందిన వీరమల్ల కార్తీక్ గౌడ్ యువకుడు సామాన్య వ్యక్తి ఉత్సాహవంతుడు ఆయనను రమ్మని ఇతర పార్టీ నేతలు అడుగుతున్నారని విశ్వసనీయ సమాచారం గ్రామస్తులు అనుకుంటున్నారు బిజెపి టిఆర్ఎస్ పార్టీ నాయకులు రమ్మని గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు ఇది ఇలా ఉంటే ఆయన ఎటువైపు వెళ్తాడో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది అని ప్రజల్లో ఆవేదన



## మునుగోడు ప్రచారంలో తెరసపాటి నాయకులు

వార్త మిర్రర్ న్యూస్ అక్టోబర్ 16 : మునుగోడు నియోజకవర్గం లో ఇంటింటి ప్రచారం చేస్తున్న అమంగల్ టిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డ్ నెంబర్ వస్పుల సాయిలు. పోలేపల్లి ఎంపీటీసీ కుమార్. గుత్తి బాలస్వామి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు. జంగారెడ్డిపల్లి పరమేష్.

# పద్మశాలీలను " కారు "కు చేరువ చేసేలా బొల్ల శివశంకర్ చొరవ

## చేనేత కార్మికుల ఆత్మీయ పలకరింపు.. చేనేత ఉత్పత్తులపై జీరో జీఎస్టీ విధించాలి

## సంస్థాన్ నారాయణపురం మాజీ జెడ్పిటిసి సభ్యుడు,

## అఖిలభారత పద్మశాలి రాజకీయ విభాగం అధ్యక్షులు- బొల్ల శివ శంకర్





మునుగోడు నియోజకవర్గ పరిధిలోని పద్మశాలీలను అధికార టిఆర్ఎస్ పార్టీకి చేరువ చేసే విధంగా సంస్థాన్ నారాయణపురం మాజీ జెడ్పిటిసి సభ్యుడు, అఖిలభారత పద్మశాలి రాజకీయ విభాగం అధ్యక్షులు- బోల్ల శివ శంకర్ చొరవ చూపుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 35 వేల ఓట్లు కలిగిన పద్మశాలీలు, ఎటు వైపు మొగ్గు చూపితే, ఆ పార్టీ అభ్యర్థి దాదాపు విజయం ఖాయమేనన్న వాదనలు లేకపోలేదు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని జీఎస్టీ ని చేనేత ఉత్పత్తులపై ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ, నియోజకవర్గ వ్యాప్తంగా బొల్లా శివశంకర్ తన అనుచర బృందంతో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి వారికి అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మార్చి నుంచి సెప్టెంబర్ వరకు చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం 53 లక్షల 75 వేల రూపాయలు త్రిఫ్ట్ పథకం అందజేయడం జరిగింది. సంస్థాన్ నారాయణపూర్, మండలం పుట్టపాక గ్రామం లో నేతన్నల ఆత్మీయా పలకరింపు కార్యక్రమం లో భాగంగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గడప గడప కు " జీరో జీఎస్టీ ఏర్పాటు కార్యక్రమంలో శివశంకర్ పాల్గొన్నారు. పుట్టపాక గ్రామం లో గడప గడపకు వెళ్లి చేనేత కార్మికుల సమస్యలు తెలుసుకొని తెలంగాణ ప్రభుత్వ ప్రవేశపెడుతున్న పథకాల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ సామల భాస్కర్, చౌటుప్పల్ తెరాస చేనేత విభాగం అధ్యక్షులు దోర్నాల గజేందర్, లింగోటం తెరాస యూత్ అధ్యక్షులు చేనేత అవార్డు గ్రహీతలు పొలం బుచ్చి రాములు, కొలను వెంకయ్య, ఐటి పాముల నీరజ, గూడ శీను, చేనేత కార్మికులు విడెం సాయి కిషోర్, సింగం కృష్ణ, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ఎంపీగా బూర నర్సయ్య ఎమ్మెల్యేగా రాజగోపాల్ చేసింది ఏమీలేదు

### బూర నర్సయ్య గౌడ్ పార్టీ వీడడం వల్ల పార్టీకి నయా పైసా నష్టం లేదు

### ఎన్నికల ప్రచారంలో మంత్రి మల్లారెడ్డి



చౌటుప్పల్ వార్త మిర్రర్: బూర నర్సయ్య గౌడ్ పార్టీ నుండి వెళ్లిపోయిన టిఆర్ఎస్ పార్టీకి నయా పైసా నష్టం లేదని మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మండలం ఆరెగూడెం, కాట్రేవ్, రెడ్డిబావి, గ్రామాలలో ప్రజలతో మమేకమై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బూర నర్సయ్య ప్రజలకు తెలియదని కేసీఆర్ బొమ్మ మీద ఎంపీగా గెలిచారని అన్నారు. బూర నర్సయ్య గౌడ్ పార్టీ నుండి వెళ్లిపోయిన టిఆర్ఎస్ పార్టీకి నయా పైసా నష్టం లేదని ఎద్దేవ చేశారు.కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉండి మూడు సంవత్సరాలు మునుగోడు నియోజకవర్గానికి రాలేదని బూర నర్సయ్య గౌడ్ ఎంపీ గా గెలిచి 5 సంవత్సరాలు నియోజక వర్గానికి రాలేదని ఇద్దరు మునుగోడు ప్రజలను మోసం చేసిన వారే అని అన్నారు. అందుకే ప్రజలు భూర నర్సయ్య గౌడ్ ను ఓడ గొట్టారని ఇప్పుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కూడా ఓడ గోడతారని అన్నారు. ఇప్పుడు కూడా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు అభి వృద్ధి కోసం రాలేదని కేవలం కాంట్రాక్ట్ ల కోసమే వస్తున్నారన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇప్పటివరకు పాల్గొనలేదని ఎద్దేవా చేశారు.తాను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఎంపీగా, ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, చేసినా కూడా నమ్మిన పార్టీని మోసం చేయడమే కాకుండా మునుగోడు ప్రజల ఆత్మాభిమానాన్ని అమిత్ షా కాళ్ళ కింద తాకట్టు పెట్టారన్నారు. మునుగోడు అభివృద్ధి కేవలం తెరాసతోనే జరుగుతుందని అన్నారు.ఆసరా పింఛన్లు ఇచ్చింది కెసిఆర్,గ్రామ పంచాయితీ లకు ట్రాకర్లు,డంపింగ్ యార్డ్ లు,స్మశాన వాటికలు కట్టిచింది కెసిఆర్ అని అన్నారు. దివిస్ కంపనీ వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కానీ ఎమ్మెల్యే ఇప్పటి వరకు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. దివిస్ పరిశ్రమ యాజమాన్యంతో బుధవారం చర్చలు జరిపి బాధిత గ్రామాలకు స్కూల్,ఆసుపత్రి కట్టించాలని కోరుతానన్నారు. ప్రజలకు కెసిఆర్ పై నమ్మకం,విశ్వాసం వుందని. బీజేపీ,కాంగ్రెస్ పార్టీలకు డిపాజిట్ కూడా రాదని అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మునుగోడు మీద ప్రేమ ఉంటే కేంద్రం నుండి. మునుగోడు అభివృధి కోసం 5,6, వందల కోట్ల నిధులు తీసుకొని రావాలని ప్రశ్నించారు.మూడేళ్లు నుండి చేయనిది ఇప్పుడు ఉప ఎన్నికల్లో గెలిచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏమి చేయగలుగుతాడో ప్రజలు ఆలోచించాలన్నారు. గతంలో గెలిచిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మునుగోడు అభివృద్ధి కోసం ఎంతో చేశారని మరల కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో మునుగోడు ప్రజలు గెలిపించుకొని మునుగోడును అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకటరెడ్డి, బోడుప్పల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, ఆరెగూడెం సర్పంచ్ మునగాల ప్రభాకర్ రెడ్డి, కాట్రేవు సర్పంచ్ బచ్చ రామకృష్ణ, గుండ్ల బావి మాజీ సర్పంచ్ నందగిరి శ్యామ్, ఆరెగూడెం కాట్రేవు గ్రామ శాఖ అధ్యక్షులు ఎనబెల్లి ముత్తిరెడ్డి, బచ్చ మల్లయ్య, నాయకులు భీమిడి వెంకటరెడ్డి, శాగ మల్లారెడ్డి, పిసాటి అంజిరెడ్డి, మారగోని అంజయ్య, భీమిడి ఇద్ధం రెడ్డి, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్, సైదాబాద్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కందగట్ల మాధవరెడ్డి, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో రాజగోపాల్‌రెడ్డి మతిస్థిమితం కోల్పోయారు

### అభివృద్ధి కోసం నిలదీసిన ప్రజలపై దాడులా..?: మైనంపల్లి హనుమంతరావు



చౌటుప్పల్, వార్త మిర్రర్ : బీజేపీ పార్టీ నాయకులను,పోటీ చేస్తున్న అభ్యర్థిని ప్రజలు తిరస్కరించారని, మునుగోడు ఎన్నికల తర్వాత బీజేపీ కనుమరుగైపోతుందన్నారు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు.ఆదివారం ధర్మోజిగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం మైనంపల్లి మాట్లాడుతూ బీజేపీ నాయకులు ఆత్మపరిశీలనలో పడిపోయారని,అనవసరంగా ఉపఎన్నిక తెచ్చావని రాజగోపాల్ రెడ్డిని తిడుతున్నారని తెలిపారు.కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉన్నారని తెలిపారు.ప్రజల కోసం రాజీనామా చేస్తే తిరిగి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసేవాడని,కాంట్రాక్టులకోసమే బీజేపీ పార్టీలో చేరారని విమర్శించారు.మూడున్నర సంవత్సరాల కాలంలో ఒక్కరోజు కూడా నియోజకవర్గానికి వచ్చి ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.దుబ్బాక,హుజురాబాద్ నిరయోజకవర్గాలలో గెలిచిన తర్వాత ఏం అభివృద్ధి సాదించారో బీజేపీ నాయకులు చెప్పాలన్నారు.కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని,ఇతర రాష్ట్రాల ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు.ఏ కష్టమొచ్చినా,పదవి ఉన్నా లేకున్నా ప్రజలతో మమేకమై అండగా నిలబడిన కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారితో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఓటమి భయంతో రాజగోపాల్ రెడ్డి పిచ్చివాగుడు వాగుతున్నాడని,అభివృద్ధి కోసం నిలదీసిన ప్రజలను బీజేపీ గుండాలతో దాడులు చేయిస్తున్నాడని, ప్రజలు ఓట్లతో తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల శ్రీశైలం, సామిడి బుచ్చిరెడ్డి, గుడిగంటి శంకర్ గౌడ్, దాసరి రామచంద్రం, వల్లబోతు లింగయ్య, రాఘువేంద్ర చారి, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ధర్మాజీ గూడెం గ్రామంలో జోరుగా సాగుతున్న కాంగ్రెస్ గడప గడపకు ప్రచారం

చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా అది ఆదివారం రోజు చౌటుప్పల్ మండలం, ధర్మాజీ గూడెం గ్రామంలో ఇంటింటికీ, ప్రతి గడప గడపకు వెళ్లి మునుగోడు ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దండెం రాంరెడ్డి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ ప్రతి పేదవాడి సమస్యను వారి జీవనశైలి ఎలా ఉంది అని తెలుసుకుంటూ, ప్రతి కులాల వారి వారి జీవన ఉపదులను అడిగి తెలుసుకుంటూ, కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు జీవన ఉపాధి కల్పించిందని, అన్ని కులాల వారి వృత్తులను ప్రోత్సహిస్తూ వచ్చింది అని, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఉన్నపుడు చేసిన అభివృద్ధిని, మరియు పేదవాడి కోసం కాంగ్రెస్ తెచ్చిన పథకాలను గుర్తు చేస్తూ, ఇప్పుడు రాష్ట్రంలో టీఆర్ఎస్ పాలనలో మునుగోడు కు చేస్తున్న అన్యాయాన్ని అదేవిధంగా కేంద్రంలో బిజెపి పాలనలో పెరుగుతున్న ధరలను గురించి ప్రజలకు వివరించారు, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తె అందరి సమస్యలు తీరతాయని, మొదటి అడుగు మునుగోడు నుండే పడాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వళ్ళబోతు నారాయణ, సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ బత్తుల శ్రీహరి, కోంతం పద్మమ్మ, ఎస్సీ సెల్



మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్,వార్డు మెంబర్ ఉదరి జయమ్మ లింగయ్య, ఎన్ ఎస్ యు ఐ మునుగోడు అసెంబ్లీ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, కొంతం జంగా రెడ్డి,జువ్వి నర్సింహ, బద్రి పోశయ్య, ఊదరి శంకర్, ఊదరి ఇస్తారి, ఐతరాజు శివ, ఊదరి స్వామి, వళ్లబోతు నరేష్, వళ్లబోతు సురేష్, బత్తుల వినోద్, వళ్లబోతు సంపత్, జంగం సందీప్, జంగం కిరణ్ , వల్లబోతు స్వామి, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల ఆధారణ చూస్తుంటే టిఆర్ఎస్ గెలుపు ఖాయం

### పిఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మునుగోడు లో ప్రజల ఆదరణ చూస్తుంటే టిఆర్ఎస్ గెలుపు ఖాయమని పిఏసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి అన్నారు మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల ఆదరణ కెసిఆర్ చేస్తున్న అభివృద్ధిని పథకాలకు ఆకర్షితులై ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు లో గెలిస్తేనే ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ బిజెపిలకు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. మునుగోడు అభివృద్ధికి టిఆర్ఎస్ ప్రభుత్వం అవసరం ఉందని అన్నారు

# కురుమ కొత్తగూడెంలో రాజగోపాల్ రెడ్డి ని అడ్డుకోవడం దారుణం

### బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కురుమ కొత్తగూడెం లో ఉప ఎన్నికల ప్రచారంలో తిరుగుతున్న ఆయన్ను కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకోవడం దారుణమని మండల బిజెపి నాయకులు ఉప్పల లింగస్వామి అన్నారు రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా రాజీనామా చేసింది మన ప్రాంతాలు అభివృద్ధి జరగడం కోసమే కానీ వ్యక్తిగత లాభాల కోసం కాదని అన్నారు ఇదే కొత్తగూడెంలో నిరుపేదలకు ఇల్లు కట్టించిన రాజగోపాల్ రెడ్డి మీకు గుర్తు రాలేదా ఊర్లోకి వచ్చిన వ్యక్తిని అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.






# ప్రజాస్వామ్య పరిరక్షణకై పాదాభివందనం చేస్తున్న రాచకొండ భార్గవ్

చౌటుప్పల్ వార్తమిర్రర్: మునుగోడు నియోజక వర్గ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో రెండవ రోజు ప్రజాస్వామ్య పరిరక్షణ కు పాదాభివందనం కార్యక్రమం చౌటుప్పల్ మండలం పలు గ్రామాలలో నిర్వహించారు. రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ జనాలల్లో మార్పు వచ్చి ప్రజాస్వామ్యాని కాపాడుతారని ఆశిస్తున్న మన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ రాహుల్ గౌడ్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ ,నాయకులు గౌతమ్ ,నవీన్ ,శ్రవణ్, దిలీప్,సాయి,సాయి నిఖిల్ ,సాయితేజ ,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లారెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరికలు

చౌటుప్పల్ వార్త మిర్రర్: కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చౌటుప్పల్ మండలం కాట్రేవు,రెడ్డిబాయి గ్రామాలలో వివిధ పార్టీలనుండి 30 మంది కార్యకర్తలు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ చేరడం జరిగింది.వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్బంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజులలో కేసీఆర్ దేశానికి దిక్సూచిగా నిలవబోతున్నారని,బీజేపీ పార్టీ తెలంగాణలో భూస్థాపితం అవ్వడం ఖాయం అన్నారు.మునుగోడును దత్తత తీసుకుంటానని ప్రకటించిన మంత్రి కేటీఆర్ కి మునుగోడు నియోజకవర్గ అన్ని గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు.కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాట్రేవు సర్పంచ్ బచ్చ రామకృష్ణ, గుండ్ల బావి మాజీ సర్పంచ్ నందగిరి శ్యామ్, కాట్రేవు గ్రామ శాఖ అధ్యక్షులు బచ్చ మల్లయ్య, నాయకులు భీమిడి వెంకటరెడ్డి, శాగ మల్లారెడ్డి, పిసాటి అంజిరెడ్డి, మారగోని అంజయ్య, భీమిడి ఇద్ధం రెడ్డి, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్, సైదాబాద్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కందగట్ల మాధవరెడ్డి, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# ప్రజలు బీజేపీ పార్టీని బొందబెట్టడం ఖాయం

### కేసీఆర్ పథకాలే దేశానికి శ్రీరామరక్ష: బోయ సంజీవ

చౌటుప్పల్ వార్త మిర్రర్: మునుగొడులో కూసు కుంట్ల ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలువ బోతున్నారని,నవంబర్ 6 తర్వాత బీజేపీ పార్టీ అడ్రస్ గల్లంతే అని టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ సంజీవ అన్నారు.చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించిన బోయ సంజీవ మాట్లాడుతూ మునుగోడు అభివృద్ధి టీఆర్ఎస్ పార్టీ వల్లనే సాధ్యమని అన్నారు. బీజేపీ నాయకుల అసత్య ప్రచాలరాలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని,అన్ని గ్రామాలలో రాజగోపాల్ రెడ్డిని ప్రజలు అడ్డుకుంటున్నారని,బీజేపీ ఓటమి ఖాయమని అన్నారు. రాష్ట్రంలో రైతులకు సాగునీరు తాగునీరు ఇచ్చిన ఘనత కేసీఆర్ వల్లనే సాధ్యమైందని అన్నారు. మునుగొడులో ఫ్లోరైడ్ రక్కసిని పారదోలి ఫ్లోరైడ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దిన గొప్ప మనిషి కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల వైస్ చైర్మన్ చల్ల శ్రీలత రెడ్డి, పంతంగి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చలమల్ల రాజు, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అంతటి అశోక్, సిపిఎం నాయకులు గ్రామ వార్డు సభ్యులు కాకి సుందర్, టిఆర్ఎస్ నాయకులు జ్యోతి బసు, దూడల అశోక్, శాగా జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారానికి వెళ్లిన.. టీఆర్ఎస్ నాయకుడి మృతి

రామంతాపూర్, : మునుగోడు ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొనేందుకు వెళ్లిన ఓ టీఆర్ఎస్ నాయకుడు ప్రమాదవశాత్తు భవనంపై నుంచి కిందపడి మరణించాడు. రామంతాపూర్‌కు చెందిన టీఆర్ఎస్ నాయకుడు జగదీషకుమార్(52) ఉప ఎన్నిక పనుల నిమిత్తం నాలుగు రోజుల క్రితం మునుగోడు, నారాయణపురం మండలంలోని పుట్టపాకకు వెళ్లారు. ఆదివారం ఓ భవనంపైకి వెళ్లిన ఆయన పక్కనే ఉన్న చెట్టు నుంచి సీతాఫలాలు తీసేందుకు యత్నించారు. ఈ క్రమంలో అదుపు తప్పి కిందపడ్డారు. దీంతో తీవ్రగాయాలపాలైన జగదీషను నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం వనస్థలిపురంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశారు. జగదీషకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# రైతాంగంకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల : వార్త మిర్రర్ : పరకాల నియోజకవర్గంలోని దామెర మండలం పులుకుర్తి గ్రామంలో రూ.7 కోట్ల 50 లక్షలతో నూతన తారు రోడ్డు రూ.20.00 లక్షలతో మహిళ భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.దేశంలోనే 24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి బిడ్డను ఆదుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ చూస్తున్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితమైన రాజకీయాలు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎంతో అభివృద్ధి జరిగింది. ఉచిత పథకాలు రద్దు చేయాలని బీజేపీ ప్రభుత్వం చూస్తుంది,ముసలవ్వలకు అండగా నిలిచిన పెన్షన్ లను ఎందుకు రద్దు చేయాలో బీజేపీ నాయకులను ప్రజలు ప్రశ్నించాలి. పులుకుర్తి గ్రామంలోనే పెన్షన్ లకు దాదాపు 10 లక్షల రూపాయల పైగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది . రైతాంగంకు అండగా నిలిచి రైతుకు భరోసా గా రైతు బంధు,రైతు బీమా అందిస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ నిత్యావసర వస్తువుల ధరలు పెంచి వాటి మీద జీఎస్టీ పెట్టి పేదవాడి నడ్డి విరుస్తున్న బీజేపీ ప్రభుత్వం. గ్రామాల్లో అభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పు కోసం ఇండ్లు కోల్పోయిన వారికి డబులు బెడ్ లు అందచేస్తాం మహిళల కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు అందచేస్తున్నారు. మహిళ సంఘాలు ఆర్థికంగా ఎదగాలని వారి కోసం ప్రత్యేక నిధులు కేటాయించారు. అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులు , తెరాస నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు



దేవరకొండ అక్టోబర్ 16 వార్త మిర్రర్ : నల్గొండ లో జరుగుతున్న రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు ఆదివారం పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు రాష్ట్ర స్థాయి పోటీలకు పాల్గొనబోతున్న విద్యార్థులని అధ్యక్షుడు ఎన్.వి. టి సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలలో గెలిచిరావాలని వారిని ప్రోత్సహించడం జరిగినది. దేవరకొండ డివిజన్లో ఉన్న క్రీడాకారులు, కళాకారుల వారి అభివృద్ధి కోసం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు ముందుంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, అగ్రికల్చర్ ఏ. ఓ. రవికుమార్, గౌరవ అధ్యక్షులు పంతులాల్, ఎస్ వెంకన్న, గోపాలరావు, మురళి, ఆర్య, కరాటే మాస్టర్స్ శ్రీను, వెంకట్ ,డాన్స్ మాస్టర్ జగన్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు జయరాం , భాస్కర్, సలీం, నరేష్ ,సందీప్ ,గోపాల్, క్రీడాకారులు కళాకారులు చిన్నారులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ వెనుకబడిన అభివృద్ధి శాఖ వసతి గృహాలను పర్యటించిన చందునాయక్



దేవరకొండ అక్టోబర్ 16 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గంలో వెనుకబడిన అభివృద్ధి శాఖ బాలుర వసంతి గృహం సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చందు నాయక్ పర్యటించరూ. ఈ కార్యక్రమంలో చందు నాయక్ మాట్లాడుతూ.. ఎడతెరపి వర్షాలు కురవడంతో పాత శిథిలాలు ఏ సమయంలో కూలుతుంది అనే భయంతో హాస్టల్ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు వెంటనే పై అధికారులు ఈ విషయాన్ని స్పందించి కొత్త బిల్డింగ్ లో విద్యార్థులను తరలించి హాస్టల్ విద్యార్థులకు కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో విజయ్.సర్దార్ శంకర్ సేవాలాల్ బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను లూటీ చేస్తున్న ఆర్ఎస్ బ్రదర్స్, సౌత్ ఇండియా షాపింగ్‌మాల్



రంగారెడ్డి అర్బన్ వార్త మిర్రర్ అక్టోబర్ 16 : ప్రజలను తీవ్రంగా మోసగిస్తూ తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తృతంగా విస్తరిస్తున్న కార్పొరేట్ షాపింగ్ మాల్ లకు ప్రభుత్వంలోని ప్రముఖులు అండగా ఉంటూ నేతన్నల ఆత్మహత్యలకు కారణం అవుతున్నారని బీసీ రాజ్యాధికార సమితి కన్వీనర్ దాసు సురేష్ ఆరోపించారు. రాష్ట్రంలో క్షుద్ర రాజకీయం నడుస్తుందని , ఆధారాలను త్వరలోనే ఈడి, CBI, ఇన్కమ్ టాక్స్ అధికారులకు బట్టబయలు చేస్తామని దాసు సురేష్ పేర్కొన్నారు. ఇటీవల హైదరాబాదు లో కొనసాగుతున్న ఐటి దాడులలో పట్టుబడ్డ ఆర్ ఎస్ బ్రదర్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ లకు హనార్స్ గ్రూప్ లో పెట్టుబడులు పెట్టేంత డబ్బు ఎక్కడిది అని ,షాపింగ్ మాల్ లలో ఇంత లాభం ఎలా వస్తుందని సూటిగా ప్రశ్నించారు. సాధారణ వస్త్ర వ్యాపారులకు కనిపించని లాభాలు సినీ తారలతో ప్రకటనలు గుప్పిస్తూ పెద్ద పెద్ద షోరూమ్ లను నిర్వహించే షాపింగ్ మాల్ లకు లాభాలు రావడం వెనకాల మతలబు నకిలీ చేనేత వ్యాపారమేనని, దీనికి ప్రభుత్వపు అండదండల ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

# వెలుగు దినపత్రిక ముదిరాజులను అవమానించడం సరికాదు, పొరపాటును సరిచేసుకోవాలి

## లోకనబోయిన రమణ ముదిరాజ్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మత్స్యకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకనబోయిన రమణ ముదిరాజ్ మునుగోడు నియోజకవర్గ మండలకేంద్రంలో మీడియా తో మాట్లాడుతూ ఈ రోజు "ఆ మూడు కులాలు" శీర్షికన వెలుగు దినపత్రికలో మునుగోడు నియోజకవర్గంలో గౌడ్స్, పద్మశాలి,యాదవ (కనీసం ముదిరాజ్ ఓటు బ్యాంక్ ప్రస్తావన లేకుండా) ఓటు బ్యాంకే ఎక్కువని వార్త రావడం చూసిన యావత్తు ముదిరాజ్ సమాజం తీవ్ర ఆవేదనకు గురైందని వాస్తవంగా మునుగోడు నియోజకవర్గంలో అన్ని కులాల కంటే కూడా తెనుగు ముత్తరాసి, బంటు, ముదిరాజ్ ల ఓటు బ్యాంకే ఎక్కువన్నారు, విలేకరులంటే తమకెంతో గౌరవమని అవగాహన లేకుండా అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ రాయడం సరికాదంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజులకు భేషరతుగా క్షమాపణ చెబుతూ రేపటి వెలుగు దినపత్రికలో జరిగిన పొరపాటు సరి చేసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు, లేనిచో రాష్ట్రవ్యాప్తంగా వెలుగు దినపత్రికను ముదిరాజ్ లు బహిష్కరిస్తారని హెచ్చరించారు

# రాజగోపాల్ రెడ్డి పై పోలీసులకు ఫిర్యాదు



సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : మునుగోడు బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శనివారం రాత్రి కొత్తగూడెం గ్రామంలో తనపై దాడి చేయించినట్లు కాంగ్రెస్ కార్యకర్త గణం అంజయ్య ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంస్థాన్ నారాయణపురం మండలం కురుమ కొత్తగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త ఘనం అంజయ్య శనివారం రాత్రి గ్రామస్తులతో కలిసి రాజగోపాల్ రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలో అతను గతంలో ఇచ్చిన హామీలపై నిలదీశారు. మా గ్రామాభివృద్ధికి మీరు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. దీనికి ఆగ్రహించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ అంతు చూస్తాను ,అతన్ని కొట్టండి ,తన్నండి అంటూ బిజెపి కార్యకర్తలను తనపైకి పంపించినట్లు గణం అంజయ్య ఫిర్యాదులో పేర్కొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అతనితో తనకు ప్రాణహాని ఉన్నదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పున్నా కైలాస్ నేత,గడ్డం మురళీధర్ రెడ్డి,చారుకొండ వెంకటేష్,గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు

# చీకట్లో శివుడు ఏడుస్తున్నాడు. నాయకుల్లారా మీకు చీమైనా కుట్టదా

## రాచకొండ రాచప్ప సమితి అధ్యక్షులు బద్ధుల కృష్ణకుమార్





సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : రాచకొండలో శివలింగం వెలిసి 9 సంవత్సరాలు గడుస్తున్నా కాని ఇంతవరకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు చేపట్టలేదని రాచకొండ రాచప్ప సమితి అధ్యక్షులు బద్ధుల కృష్ణ కుమార్ అన్నారు .ఆ శివుని పేరు మీద మాటలు చెప్పి ఓట్ల మూటలు కట్టుకుని వెళ్లిపోతున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఈ శివలింగం దగ్గర లక్షలాది మంది భక్తులు పూజలు చేసి. ప్రత్యేక రాష్ట్రం వచ్చేలా చూడాలని వేడుకున్నారు.ఆ శివుడి కృపతో తెలంగాణ వచ్చింది.అయితే రాష్ట్రం వచ్చిన 9 ఏళ్లు అవుతున్నా శివలింగాన్ని మాత్రం ఎవరూ పట్టించుకోలేదు.ఎండలో మాడుతూ.వానలో తడుస్తూ నా గుడి కట్టండి భక్తులారా అంటూ దీనంగా చూస్తోంది మహా శివలింగం.ఎంతో చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉన్న రాచకొండను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నాయి. నేతలు మాటల హామీలతో కాలం వెళ్లదీస్తున్నారు.రాచకొండలో ఉన్న ఆలయాల్లో ఫారెస్ట్ అధికారులు, దేవునికి కేటాయించిన భూములలో చెట్లు నాటి.. ఆలయాలను దర్శించుకోకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారు. రాచకొండలోని ఆలయాల్లో పూజలు చేయాలంటే పారెస్ట్ అధికారులు అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి ఉంది.దీనిపై మునుగోడు బరిలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులు భక్తులను ఖచ్చితమైన హామీ ఇవ్వాలి. రాచకొండను ప్రేమించే భక్తుల విన్నపాన్ని మునుగోడులో పోటీ చేస్తున్న అభ్యర్థులు పరిశీలించాలని రాచకొండ రాచప్ప సమితి కోరుతోంది. అలా చేస్తే శివ భక్తుల మద్దతు వాళ్లకు ఉంటుందని తెలిపారు



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపల్ పరిధిలోగల జడ్పీహెచ్ఎస్ 1989-90 బ్యాచ్ ల సంబంధించిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం స్థానిక సామలక్ష్మి పాపిరెడ్డి గార్డెన్స్ లో జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన గురువులకు ధన్యవాదాలు తెలిపారు ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు



# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-1 ప్రిలిమినరీ రాత పరీక్ష

## పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్పీ జె.సురేందర్‌రెడ్డి

భూపాలపల్లి : వార్త మిర్రర్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 9 పరీక్షా కేంద్రాలలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమినరీ రాత పరీక్ష ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిసిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె. సురేందర్ రెడ్డి తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పి పేర్కొన్నారు. ఈ పరీక్ష సజావుగా సాగేందుకు అభ్యర్థులు కూడా చక్కగా సహకరించారని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహించిన అధికారులకు , సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# రోడ్డు ప్రమాదంలో మరణించిన కాంగ్రెస్ కార్యకర్తకు నివాళులర్పించిన దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్

మర్రిగూడ అక్టోబర్ 16 వార్త మిర్రర్ : మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన బండి శేఖర్ గౌడ్ రాజాపేట తండాకు చెందిన వెంకటంపేట దశరథ ఇద్దరు స్నేహితులు శనివారం నాడు హైద్రాబాద్ లో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వీరిని కారు బలంగా ఢీకొట్టడంతో బండిశేఖర్ ప్రమాదస్థలం లోనే చనిపోయాడు.మరో వ్యక్తి దశరధకు తీవ్ర గాయలు కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నవీన హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు..ఈ విషయం తెలిసిన వెంటనే దేవరకొండ మాజీ శానసభ్యులు నేనావత్ బాలునాయక్ హుటాహుటిన వెళ్లి అతడి ఆరోగ్య పరిస్థితి గురించి హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం సకాలంలో అందించాలని కోరారు. ప్రమాదంలో మరణించిన బండి శేఖర్ గౌడ్ మృతదేహాన్ని వెంటనే పోస్టుమార్టం నిర్వహించాలని మీర్పేట్ పోలీసులను ఆయన కోరారు. అనంతరం మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి తో కలిసి మృతదేహానికి నివాళులర్పించారు. ఆయనతో పాటు పీసీసీ నాయకులు ఏమ్.ఏ.సిరాజ్ ఖాన్, వట్టిపల్లి మాజీ ఎంపీటీసీ రామావత్ భీమానాయక్, పటేల్ రమేష్ రెడ్డి యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొర్ర రామచంద్రా నాయక్ భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు నేతలు పలువురు నివాళులర్పించారు



# చికెన్ సెంటర్‌ను ప్రారంభించిన హనుమంత్ వెంకటేశ్‌గౌడ్

దేవరకొండ అక్టోబర్ 16 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణంలో అంజయ్య కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన సంతోష్ చికెన్ సెంటర్ ని ప్రారంభించిన టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్., ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత వ్యాపారంలో ఉన్నత స్థానాలు అధిగమించాలని చికెన్ సెంటర్ దిన దిన అభివృద్ధి చెంది వారికీ మంచి భవిష్యత్తు ఉండాలని కోరారు. షాప్ యజమాని సంతోష్ కు తన హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా పలువురుని శాలువాలతో సత్కరించారు . ఈ కార్యక్రమం లో 20వ వార్డ్ కౌన్సిలర్ శ్రీశైలం యాదవ్, 17వ వార్డ్ కౌన్సిలర్ చిత్రం ప్రదీప్,4వ వార్డ్ కౌన్సిలర్ ఎండీ రైస్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు చిత్రం యేసబ్, మాజీ కౌన్సిలర్ ఇస్తారీ, నారాయణ,రాపోల్ నిరంజన్ ,కొండయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# చిరిక మల్లారెడ్డి పరామర్శించిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్ నగర్ అక్టోబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాదు వనస్థలిపురం లోని జీవన సాయి హాస్పిటల్ నందు చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిరిక మల్లారెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న విషయం తెలిసి ఆదివారం హాస్పటల్ కు వెళ్లి మల్లారెడ్డి ని పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న హుజూర్ నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# రాజగోపాల్ ను అడ్డుకోవడంలో అంతర్యం ఏమిటి?

(మొదటిపేజీ తరువాయి)

టీఆర్ఎస్ నాయకత్వం కుట్రలు చేస్తుందని బిజెపి నాయకులు మండిపడుతున్నారు.

**రెండు పార్టీలు కలిసి ఆడుతున్న డ్రామానే ఇది : బద్దుల మురళీకృష్ణ యాదవ్**



మునుగోడు ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం ఖాయమని తెలిసే టిఆర్ఎస్ తో కలిసి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయన్ని ప్రచారంలో అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని సంస్థాన్ నారాయణపురం బిజెపి నాయకుడు బద్దుల మురళీకృష్ణ యాదవ్ మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రాజగోపాల్ రెడ్డి విజయాన్ని ఆపలేరని ఆయన అన్నారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజగోపాల్ రెడ్డి చేసిన రాజీనామా వృధా కాదని, అన్ని వర్గాల ప్రజలు ఆయన్ని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామాతోనే ఎన్నో ఏళ్లుగా మరమతులకు నోచుకోని తంగళ్ళపల్లి, చౌటుప్పల్ రోడ్డు పునరుద్ధరించిన విషయాన్ని ఈ సందర్భంగా బద్దుల మురళీకృష్ణ యాదవ్ ప్రస్తావించారు. గత మూడేళు ్లగా వృద్ధాప్య పింఛన్ల గురించి పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం రాజగోపాల్ రెడ్డి రాజీనామాతో మంజూరు చేసిన విషయం తెలిసిందేనని అన్నారు. గట్టుప్పల మండల ఏర్పాటు జీవో సైతం రాజగోపాల్ రెడ్డి రాజీనామా తోనే రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది అన్న విషయం మండల ప్రజలందరికీ తెలుసునని బత్తుల మురళీకృష్ణ యాదవ్ తెలియజేశారు.

# 19న బీజేపీలోకి బూర నర్సయ్యగౌడ్

నల్లగొండ : టీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ నేతల తీరుతో అసంతృప్తికి గురైన భువనగిరి మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ ఈ నెల 19న ఢిల్లీలోని బీజేపీ జాతీయ కార్యాలయంలో ముఖ్య నేతల సమక్షంలో కాషాయం కండువా కప్పుకోనున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌తో పాటు కొందరు కీలక నేతలు సోమవారం హైదరాబాద్‌లోని నర్సయ్యగౌడ్ ఇంటికి వెళ్లి పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానిస్తారు. ఈ నెల 13న చండూరులో టీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న బూర నర్సయ్యగౌడ్ అదే రోజు సాయంత్రం ఢిల్లీ వెళ్లారు. టీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు 15న ప్రకటించారు. 19న బీజేపీలో చేరిన అనంతరం, 20 నుంచి నర్సయ్యగౌడ్ మునుగోడు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించేందుకు ఆ పార్టీ నేతలు కార్యాచరణ రూపొందించారు. మునుగోడు నియోజకవర్గంతో పాటు నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఎన్నికల కోడ్ ఉన్నందున ఈ నెల 28న హైదరాబాద్‌లోని నాంపల్లిలో బీసీ నేతలు నర్సయ్యగౌడ్‌తో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిసింది.రాష్ట్ర ఆవిర్భావం నుంచి నర్సయ్యగౌడ్ టీఆర్ఎసలో కొనసాగుతున్నారు. తెలంగాణ డాక్టర్స్ అసోసియేషన్‌ను స్థాపించిన ఆయన ఆ వర్గంలో మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. భువనగిరి ఎంపీగా రెండుసార్లు పోటీ చేసిన ఆయనకు మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలో సొంత పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయి.



# నల్లమలలో టైగర్ సఫారీ.. ఔత్సాహికులకు సరికొత్త ప్యాకేజీ

**నల్లమల అడువుల్లో ఓ రోజు తిరగాలనుకుంటున్నారా?.. పులులను దగ్గరినుంచి చూడాలనుకుంటున్నారా?.. ఆ దండకారణ్యంలోని చెట్టు, పుట్ట వివరాలు తెలుసుకోవాలనుకుంటున్నారా?.. సరదాగా కుటుంబ కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్‌తో కలిసి ట్రెక్కింగ్ చేయాలనుకుంటున్నారా?.. అయితే, మీలాంటి వారికోసమే సర్కారు సరికొత్త ప్యాకేజీతో ముందుకొచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో వైల్డ్ లైఫ్ టూర్‌కు అవకాశం కల్పించింది. ఈ నెల 17 నుంచీ టైగర్ సఫారీ మొదలుపెట్టబోతున్నది.. మరి ఈ ప్యాకేజీ వివరాలేంటి..? ఎంత మంది వెళ్లొచ్చు..? ఎంత మొత్తం చెల్లించాలి? ఎలా బుకింగ్ చేసుకోవాలి..? తదితర వివరాల కోసం ఈ వీడియో చూడండి..**

# మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించండి

## కాంగ్రెస్ అభ్యర్థి స్రవంతి.. మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం

మునుగోడు.వార్త మిర్రర్ : ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన పాల్వాయి గోవర్ధన్ రెడ్డి నియోజకవర్గ ప్రజల కుటుంబ సభ్యుడిగా తన జీవితకాలం సేవలందించారని కాంగ్రెస్ పార్టీ మునుగోడు అభ్యర్థి పాల్వాయి స్రవంతి రెడ్డి అన్నారు ఆదివారం ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని కమ్మగూడెం తో సహా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీ ఇంటి ఆడబిడ్డ గా ఒక్కసారి అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ ని మోసం చేసి బిజెపిలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు గోవర్ధన్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప నేటికీ మునుగోడు నియోజకవర్గం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు అన్నారు కాంగ్రెస్ పార్టీ గెలిస్తే నే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి సోనియా గాంధీకి కానుకగా మునుగోడులో నన్ను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పున్న కైలాస్ నేత మునుగోడు మండల ఎన్నికల ఇన్చార్జి పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, రాయల నాగేశ్వరరావు, గంద్రత్ సుజాత మంచిర్యాల డిసిసి అధ్యక్షులు కొక్కిరాల సురేఖ ప్రేమ సాగర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్వాయి చెన్నారెడ్డి నన్నూరి విష్ణువర్ధన్రెడ్డి మేకల ప్రదీప్ రెడ్డి మేకల రామస్వామి పాల్గొన్నారు



# ఉమ్మడి నల్గొండ జిల్లాలో వాలీబాల్ టోర్నమెంట్

మిర్యాలగూడ వార్త మిర్రర్ : దీపావళి పండుగ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 22 నుండి 24వ తేదీ వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్ కరపత్రాలను ఆదివారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ లా వూరి రవి, గార్లపాటి శేఖర్ రెడ్డి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొని క్రీడాకారులకు భోజన వసతి తో పాటు వసతి కల్పిస్తామని , ఈ టోర్నమెంట్ లో పాల్గొని జట్లు ఈ నెల 21 వరకు 9000222862 నెంబర్ కు ఫోన్ చేసి జట్ల వివరాల ను నమోదు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, అశోక్, లక్ష్మణ్, కోటి ,నాని ,రమేష్ ,సాయి , వెంకటేష్ తరులు పాల్గొన్నారు.



# పర్యాటక ప్రియులకు ఐఆర్‌సీటీసీ బంపర్ టూర్ ప్యాకేజీ

మీరు పర్యాటక ప్రియులా!.. అయితే మీ కోసమే ఐఆర్‌సీటీసీ మీకో బంపర్ టూర్ ప్యాకేజీని తీసుకువచ్చింది. ఈ ప్యాకేజీలోని రాజస్థాన్‌లోని అజ్మీర్, బికనీర్, జైపూర్, జైసల్మేర్, జోధ్‌పూర్‌ను సందర్శించేలా ప్యాకేజీని ఐఆర్‌సీటీసీ రూపొందించింది. ఆయా ప్రాంతాల్లో ఉన్న చారిత్రక ప్రదేశాలను వీక్షించేందుకు ఏటా పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. దేశంలో ప్రసిద్ధ పర్యాటక కేంద్రాల్లో జైసల్మేర్ ఒకటి. ఈ నగరాన్ని థార్ ఎడారికి ప్రవేశ ద్వారం అని కూడా పిలుస్తుంటారు. ఈ ఐఆర్‌సీటీసీ టూర్ ప్యాకేజీ మొత్తం ఏడు రాత్రులు, ఎనిమిది పగళ్లు కొనసాగనున్నది. అయితే, ప్యాకేజీ అంతా విమానంలో ప్రయాణించే అవకాశం కల్పించింది.

**ప్యాకేజీ వివరాలు ఇవీ..**

ఈ టూర్ ప్యాకేజీని 'రాజస్థాన్ రెగాలియా' పేరుతో తీసుకువచ్చింది. ప్యాకేజీ ఈ నెల అక్టోబర్ 19న కొచ్చి విమానాశ్రయం నుంచి ప్రారంభంకానున్నది. ప్రయాణంలో మీరు ఆహారం, పానియాల కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీరు తీసుకునే ఆహారం నుంచి బస చేసే హెూటల్ వరకు అన్నీ ఏర్పాట్లను ఐఆర్‌సీటీసీ చేయనున్నది. ఇక చార్జీల విషయానికి వస్తే.. ప్యాకేజీలో ఒక్కరు ప్రయాణించాలనుకుంటే రూ.55,750 చెల్లించాల్సి ఉంటుంది. ఇద్దరు వ్యక్తులు కలిసి ప్రయాణిస్తే ఒక్కొక్కరు రూ.45,250, ముగ్గురు వ్యక్తులు కలిసి ప్రయాణిస్తే రూ.43,800 చెల్లించాల్సి ఉంటుందని ఐఆర్‌సీటీసీ తెలిపింది. పూర్తి వివరాల కోసం.. https://www.irctctourism.com/pacakage_description packageCode=SEA24 లో సంప్రదించాలని ఐఆర్‌సీటీసీ కోరింది.




# అందమైన నది.. పోటీలు పెడితే విశ్వసుందరి కిరీటం దక్కుతుంది!



ఈ విశ్వంలో ఉన్న నదులన్నింటికీ అందాల పోటీలు నిర్వహిస్తే విశ్వసుందరి కిరీటం ఈ నదికే దక్కుతుంది. ఎందు కంటే ఈ రివర్ అంత అందంగా ఉంటుంది. చూడటానికి రెండు కళ్లు చాలవు. దక్షిణ అమెరికాలోని కొలంబియాలో ఉన్న ఈ నది పేరు రెయిన్‌బో . ప్రపంచంలోనే ఇంత అందమైన నది మరోటి ఉండదేమో అన్నంత అందంగా ఈ నది ఉంటుంది. ఇంద్రధనుస్సులోని రంగులు ఈ నది సొంతం. ఈ రివర్ ఇంత అందంగా ఉండడానికి కారణం తన ఒడిలో నింపుకున్న రంగులే. దీన్ని ఖనిజాల గని అని కూడా అంటారు. రంగు రంగులతో పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తుంది. ఈ ప్రాంతంలో మకరేనియా క్లేవిగెరా అనే నీటి మొక్కలు ఎక్కువగా పెరుగుతాయి. వాటి వల్లే ఈ నది రంగు అలా ఉంటుందని స్థానిక టూరిస్టు గైడ్ వాల్తర్ రామోస్ అంటున్నారు. వివిధ రంగుల్లో కనువిందు చేస్తున్న ఈ నదిని కనో క్రిస్టాలీస్, రెయిన్ బో రివర్ అని కూడా పిలుస్తారు. ఈ ప్రాంతానికి లక్షల ఏళ్ల చరిత్ర ఉందట. దీన్ని షీల్ ఆఫ్ గయానాగా కూడా అభివర్ణిస్తారు. ఈ నది రంగు గురించి అనేక వాదనలు ఉన్నాయి. రాళ్లల్లో ఖనిజాలు ఉండటంతో నదికి ఈ రంగు వచ్చిందని కొందరు అంటారు. ఖనిజాలతోపాటు రాళ్లు ఎక్కువగా ఉండటం వల్ల%ా% ఇక్కడ మొక్కలు ఎక్కువ ఎత్తు పెరగలేవని చెబుతారు. ఈ మొక్కలు ఏడాదికి ఒక సెంటీమీటర్ మాత్రమే పెరుగుతాయి. భూమిలోని ఖనిజాలకు అనుగుణంగా ఇక్కడి పూల రంగు ఉంటుంది. అమెజాన్ అడవి, ఆండియన్ పర్వత శ్రేణులు, ఒరినోకియా మైదాన ప్రాంతం ఇక్కడ కలిశాయి. నీటి మొక్కలు పెరిగే ఈ ప్రాంతంలో వేరువేరు జోన్లు ఉన్నాయి. ఈ నది వల్ల ఈ ప్రాంతానికి మంచి పేరు వచ్చింది. ఒకప్పుడు దీన్ని ప్రమాదకరమైన ప్రాంతంగా భావించేవారు. కానీ, పర్యాటకంగా అభివృద్ధి చెందే కొద్దీ ఆ అభిప్రాయం పోతున్నది. పర్యాటకానికి అనువుగా మారడంతో ప్రతిరోజు పెద్ద సంఖ్యలో పర్యాటకులు ఇక్కడికి వచ్చి ప్రకృతి అందాలను చూసి అందరూ ముగ్ధులవుతున్నారు.

# 160 అడుగుల ఎత్తులో కూర్చొని గోవా అందాలు చూస్తూ లంచ్ చేయాలని ఉందా?

గోవా అనగానే అందమైన బీచ్‌లు, సముద్రం, పచ్చని పరిసరాలు గుర్తొస్తాయి. ఆ ప్రకృతిని పూర్తిగా తిలకించాలంటే కాస్త ఎత్తయిన ప్రదేశానికి వెళ్లాల్సిందే. అంతెత్తు మీదినుంచి అందాలను ఆస్వాదిస్తూ.. పన్లో పనిగా విందులనూ ఆరగిస్తే – డబుల్ ధమాకా! అడ్వెంచర్‌ను, ఆహారాన్ని కలగలిపి 'స్కై రెస్టారెంట్' పేరుతో ఓ సరికొత్త ఆలోచనకు తెరలేపింది గోవాలోని గ్రాండ్ హయత్ హెూటల్. అందమైన బాంబోలిమ్ బే బీచ్ పరిసరాల్లో ఉన్న ఈ హెూటల్ 160 అడుగుల ఎత్తులో విందారగించేలా ఓ స్కై డైనింగ్ టేబుల్‌ను ఏర్పాటు చేసింది. సముద్రంలో ఎగసిపడే అలలను చూస్తూ నచ్చిన రుచులను ఆరగించవచ్చు. ఒకేసారి 24 మంది కూర్చుని తినగలిగే ఈ టేబుల్‌ను కుటుంబం కోసం ప్రత్యేకంగానూ బుక్ చేసుకోవచ్చు. టేబుల్ మధ్యలో నిలబడిన వెయిటర్లు రకరకాల రుచులను వడ్డిస్తారు. మంచి సంగీతాన్ని వినిపించడంతో పాటు మీరు తింటున్నంత సేపూ రకరకాల యాంగిల్స్‌లో ఫొటోలు తీసేందుకు ఓ ఫొటోగ్రాఫర్ కూడా ఉంటాడు. బ్రేక్‌ఫాస్ట్, టీ, కాఫీ, లంచ్, డిన్నర్ సర్వ్ చేస్తారు. బ్రేక్‌ఫాస్ట్, లంచ్ అయితే.. 45 నిమిషాలు, డిన్నర్ అయితే 60 నిమిషాలపాటు ఈ టేబుల్‌పై కూర్చుని



గోవా అందాలను వీక్షించవచ్చు. పన్నెండు సంవత్సరాలు దాటినవారికే ఈ స్కై రెస్టారెంట్‌లోకి అనుమతి ఉంటుంది. ఒకరికి రూ. 3,000 (బ్రేక్‌ఫాస్ట్‌ంటీ) , రూ. 4,500(భోజనంం ఇతర సౌకర్యాలు).

# మన చందంపేట గుహాలను చూసొద్దామా..!

గుహలంటే బెలుం గుహలేనా? గుహలంటే బొర్రా గుహలేనా? వీటిని మించి మైమరిపించి ఆహ్లాదాన్ని పంచే గుహలు మన దగ్గర కూడా ఉన్నాయి. కానీ అవి సరైన గుర్తింపునకు నోచుకోలేదు. పర్యాటక ప్రదేశాలుగా పేరుగాంచలేదు. వసతులుంటే వనాల్లోనే ఉండి హాయిని పొందే గుహలు తెలంగాణలో కూడా ఉన్నాయి. వీలైతే చందంపేట గుహల వైపు ఓ రౌండేసి రండి.. ఎంతటి ఆనందం పొందుతారో మీరే చూడండి.. తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి అందాలకు కొదువే లేదు. ఎత్తైన కొండలు, గలగలపారే జలపాతాలు అడవుల సంగతైతే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీటితో పాటు దర్శనీయ స్థలాలు చాలానే ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి గుహలు . గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది. కృష్ణానదీ లోయలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఉండే అరుదైన గుహలున్నాయి. ఐస్‌లాండ్లోని ఒక అగ్నిపర్వతంలో కరిగి చిమ్మిన లావా వేడి,వేగాలకు ఏర్పడిన భూమికి 400అడుగుల లోతున వున్న దిహ్నుకగిగుర్ అనే గుహ ప్రకృతే స్వయంగా వేసిన హరివిల్లు రంగులతో ఏర్పడి ఉంది. నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని కాచరాజుపల్లికి దగ్గర వున్న గుట్టల వరుసలో మునులగుహగా పేరున్న గాజుబేడం గుహ ఆక్వామెరీన్ (నీలి ఆకుపచ్చ) రంగుతో మెరిసిపోతు కనపడుతుంది. గుహలోకి ప్రవేశించే మార్గం విశాలంగా ఉంటుంది. కళ్ళుచెదిరే రంగులగోడలు, అంతస్తుల గుహలు మనల్ని అబ్బురపరుస్థాయి. ఈ మునుల గుహ లేదా భావోజి గుహలో ఏర్పడిన గుహాంతర్భాగాలు సొరంగాలుగా, అంతస్తులుగా చక్కగా చెక్కినట్టుగా రాతిగోడలు,అందమైన ఆకృతులు ఒకచోట ఎరుపు రంగు, మరొకచోట కొంచెం నారింజవర్ణం, గుహలో 90 శాతం ఆక్వామెరీన్(నీలి ఆకుపచ్చ)రంగుతో చాలా అందంగా కనపడుతున్నాయి. ఈ రాతిగోడలు ఇలా రంగులతో మెరిసిపోతున్నాయంటే అగ్నిపర్వతంలో లావా ప్రవాహంతో ఇట్లాంటి గుహలు ఏర్పడివుంటాయి. లావావేడికి కరిగిన వివిధ ఖనిజాలు కలిసిపోవడంతో ప్రాకృతికంగా గుహలగోడలకు ఈ రంగులు వచ్చి ఉంటాయి . ఈ గుహలోని రాళు ్ళ ఖనిజసంపన్నమైనవి. ప్రభుత్వం వీటిని పరీక్షించి వీటిలోని ఖనిజాలను అన్వేషించాలి. అంతేకాదు దేశంలోనే అరుదైన ఈ గుహలకు మంచిదారులు వేసి విహార యాత్రాస్థలంగా రూపొందించాలి.ప్రభుత్వం దృష్టిపెడితే ప్రతిష్టాత్మకంగా మారడమే కాక రేపటి పర్యాటక సంపదకు కూడా మూలకారణం అయ్యే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. గుహలోని మార్గాలను అన్వేషిస్తే అనేకమైన కొత్తసంగతులు, ఆశ్చర్యపరిచే చారిత్రక విశేషాలు బయటపడే అవకాశాలున్నాయి. సహజమైన అందాలు%ా% పర్యాటకానికి అవసరమైన అన్ని హంగులనూ సొంతం చేసుకుంది చందంపేట మండలం. దేవరచర్లలోని పురాతన శివాలయంతో పాటు గాజు బేడం గుహలు, మునిస్వామి గుట్ట దగ్గర మునిస్వామి, ఏలేశ్వరంలో మల్లయ్యస్వామి ఆలయాలు పుష్కరాలకు వేదికలు. దేవరచర్ల సమీపంలోని మునిస్వామిగుట్టలో జలపాతం దగ్గరి శివలింగం ఆధ్యాత్మిక అనుభూతికి లోను చేస్తుంది. గాజు బెడం గుహలు కాచరాజుపల్లి అటవీప్రాంతంలో ఉన్నాయి. వైజాగ్ కాలనీ నుంచి కృష్ణానదిలో ప్రయాణిస్తే కొండల మధ్య కృష్ణా నది పరవళ్లు తీసే దృశ్యాలు పాపికొండలను తలపిస్తాయి.

# మూడో సారి కూడా టాలీవుడ్ నెం.1 హీరోగా



'బాహుబలి'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాడు ప్రభాస్. ఆ తర్వాత వచ్చిన 'సాహో', 'రాధేశ్యామ్' చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర ఫేయిల్యూర్స్‌గా మిగిలాయి. అయితే ఈ రెండు చిత్రాల ఫలితాలు ప్రభాస్ క్రేజ్‌ను ఏమాత్రం తగ్గించలేదు. ప్రస్తుతం ఈయన నటించిన 'ఆదిపురుష్' విడుదలకు సిద్ధంగా ఉంది. ఓం రౌత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కింది. ఇక ఇటీవలే విడుదలైన టీజర్‌కు మిశ్రమ స్పందన వచ్చింది. ప్రభాస్ అభిమానులనులతో పాటు ప్రేక్షకులు, రాజకీయ నాయకులు టీజర్‌పై విమర్శలు కురిపించారు. అయితే నెగెటీవ్‌లోనూ ఈ చిత్రం పాజిటీవ్ రికార్డును సాధించింది. యూట్యూబ్‌లో 24గంటల్లో అత్యధిక వ్యూస్ సాధించిన ఇండియన్ టీజర్‌గా నయా రికార్డును క్రియేట్ చేసింది. ఇదిలా ఉంటే ప్రభాస్ తాజాగా మూడోసారి ఆర్మాక్స్ లిస్ట్‌లో టాప్ ప్లేస్‌లో నిలిచాడు.. ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ ప్రతినెల దేశంలోని సెలబ్రిటీల గురించి సర్వే నిర్వహించి.. టాప్ పొజిషన్‌లో ఉన్న సెలబ్రెటీల జాబితాలను విడుదల చేస్తుంటారు. ఈ క్రమంలోనే సెప్టెంబర్ నెలకు సంబంధించిన మోస్ట్ పాపులర్ మేల్ తెలుగు ఫిలిం స్టార్స్ సర్వే జాబితాను ఆర్మాక్స్ వెల్లడించింది. ఈ లిస్ట్‌లో ప్రభాస్ టాప్ ప్లేస్‌లో నిలిచాడు. ప్రభాస్ తర్వాత ఎన్టీఆర్, అల్లుఅర్జున్, రామ్‌చరణ్ తరువాతి స్థానాల్లో ఉన్నారు. జూలై, ఆగస్టు నెలల్లో కూడా ప్రభాస్ టాప్ ప్లేస్‌లో ఉన్నాడు. ఇక హీరోయిన్‌లలో సమంత మొదటి స్థానంలో ఉండగా కాజల్ రెండవ స్థానంలో ఉంది.



## 19వ శతాబ్దం నాటి కథతో 'విక్రమ్61' మూవీ..!

చియాన్ విక్రమ్ తెలుగు ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని పేరు. కోలీవుడ్‌కు సమానంగా టాలీవుడ్‌లోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ ఏడాది కోబ్రాతో మంచి శుభారంభం దక్కపోయినా.. ఇటీవలే విడుదలైన పొన్నియన్ సెల్వన్‌తో మంచి విజయం సాధించాడు. లేజండరీ దర్శకుడు మణిరత్నం తెరకెక్కించిన ఈ చిత్రం సెప్టెంబర్ 30న విడుదలైన భారీ కలెక్షన్‌లతో దూసుకుపోతుంది. ప్రస్తుతం ఈయన పా.రంజిత్ దర్శకత్వంలో చియాన్61 చేస్తున్నాడు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ మొదలు పెట్టనుంది. ఇదిలా ఉంటే ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్ అవుతుంది.





# 90శాతం వాగ్ధానాలు పూర్తయ్యాయి

'మా' అసోసియేషన్‌కు వ్యతిరేకంగా ఏ నటీనటులైనా, కార్యవర్గ సభ్యులెవరైనా ధర్నాలు చేసినా, మీడియాకు వెళ్లినా వారి సభ్యత్వం శాశ్వతంగా రద్దు చేస్తాం. 'మా'కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టులు పెట్టినా వారు సభ్యత్వానికి అనర్హులు అవుతారని మంచు విష్ణు అన్నారు. 'మా' అసోసియేషన్ అధ్యక్షుడు, నటుడు మంచు విష్ణు. 'మా' అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. 2021 'మా' ఎన్నికలు సార్వత్రిక ఎన్నికలను తలపించాయని అన్నారు. 'గత ఏడాది అక్టోబరు 13న 'మా' అధ్యక్షుడిగా బాధ్యతలు తీసుకున్నాను. 'మా' ఎన్నికల్లో నేను చేసిన వాగ్ధానాలు 90 శాతం పూర్తయ్యాయి. త్వరలోనే 'మా' భవనానికి ప్రణాళికలు సిద్ధం చేస్తాం. 'మా' అసోసియేషన్‌లో సభ్యత్వాన్ని కఠినంగా ఉండేలా తుది నిర్ణయం తీసుకున్నాం. అసోసియేషన్‌లో 20 శాతం మంది నటులు కాని సభ్యులు ఉన్నారు. ఐదేండ్లు శాశ్వత సభ్యుడిగా ఉంటేనే మా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉంటుంది.నటీనటుల అవకాశాల కోసం ప్రత్యేక బుక్‌లెట్ తయారుచేస్తున్నాం. 'మా' అసోసియేషన్‌లో సభ్యులుగా ఉన్నవారికే సినిమాలో నటించే అవకాశం ఇవ్వాలని నిర్మాతలను కోరుతున్నాం' అని అన్నారు. ప్రముఖ నటుడు మంచు మోహన్‌బాబు మాట్లాడుతూ.. "మా' ఎన్నికల్లో విష్ణు ఓడిపోవాలని కోరుకున్న వాళ్లు కూడా బాగుండాలి. 'మా' అసోసియేషన్ సభ్యులందరూ కలిసి ఐక్యంగా ఉండాలి. మంచు విష్ణు చేసే పనుల్లో మోసం లేదు, దగా లేదు. అసోసియేషన్ అభివృద్ధికి పాటుపడుతున్నా'డని అన్నారు.

# నాకు చెబితే బాగుండేది..!

బాలీవుడ్ నటుడు, నిర్మాత జాకీ భగ్నానీతో గత రెండేళ్లుగా ప్రేమాయణాన్ని సాగిస్తున్నది అగ్ర నాయిక రకుల్‌ప్రీత్‌సింగ్. తెలుగు చిత్రాలకు విరామమిచ్చిన ఈ పంజాబీ ముద్దుగుమ్మ ప్రస్తుతం బాలీవుడ్ పైనే దృష్టి పెట్టింది. అక్కడ వైవిధ్యమైన కథాంశాల్ని ఎంచుకుంటూ నటిగా సత్తా చాటే ప్రయత్నాలు చేస్తున్నది. ఇటీవల ఈ అమ్మడి పెళ్లి వార్తలు బాలీవుడ్ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి. రకుల్‌ప్రీత్‌సింగ్ సోదరుడు అమన్‌ప్రీత్ ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన సోదరి త్వరలో వివాహం చేసుకోబోతున్నదని చెప్పారు. జాకీ భగ్నానీతో ఆమె పెళ్లికి తమ కుటుంబం సమ్మతంగానే ఉందని తెలిపారు. ఈ వార్తలపై రకుల్‌ప్రీత్‌సింగ్ స్పందించింది. 'నా పెళ్లి గురించి తమ్ముడు అమన్ అలా మాట్లాడారా? నా పెళ్లి గురించి నాకు కూడా ముందస్తు సమాచారం ఇస్తే బాగుండేది కదా బ్రదర్%ొా%నా వివాహం గురించి నాకే తెలియకపోవడం చాలా ఫన్నీగా అనిపిస్తున్నది' అని ఆమె ట్విట్టర్‌లో సరదాగా వ్యాఖ్యానించింది. ఈ మధ్యకాలంలో తెలుగు సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకున్నానని, త్వరలో ఓ మంచి సినిమాతో ప్రేక్షకుల్ని పలకరిస్తానని చెప్పింది. కథానాయికగా తన ఉన్నతికి తెలుగు ప్రజలే కారణమని, వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని రకుల్‌ప్రీత్‌సింగ్ పేర్కొంది. ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో డాక్టర్ జీ, థాంక్‌గాడ్, ఛత్రివాలి వంటి వరుస చిత్రాలతో బిజీగా ఉంది.

# పరశురాం డైరెక్షన్‌లో పవన్ కల్యాణ్ సినిమా..?



టాలీవుడ్‌లో ఉన్న టాలెంటెడ్ డైరెక్టర్లలో ఒకరు పరశురాం ఆంజనేయులు, సోలో, గీతగోవిందం లాంటి సినిమాలతో డైరెక్టర్‌గా తన మార్కు చూపించాడు. ఈ ఏడాది మహేశ్ బాబుతో సర్కారు వారి పాట సినిమా చేసి మంచి హిట్టు అందుకున్నాడు. ఈ స్టార్ డైరెక్టర్ కు సంబంధించిన వార్త ఒకటి ఫిలింనగర్ లో చక్కర్లు కొడుతోంది. పరశురాం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ (%ఖుఖుఅ ఖుశ్రీఖుఅ%)తో సినిమా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాడట. నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ క్రేజీ కాంబినేషన్‌లో సినిమా తెరకెక్కించేందుకు రెడీ అవతున్నారన్న వార్త ప్రస్తుతం టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఓ సామాజిక ఇతివృత్తం నేపథ్యంలో కథ సిద్ధం చేసుకున్న పరశురాం త్వరలోనే పవన్‌ను కలిసి ఆ కథను వినిపించడానికి రెడీ అవుతున్నాడని ఫిలింనగర్ సర్కిల్ టాక్. పవన్ ఇప్పటికే క్రిష్ సినిమాతోపాటు వినోధయ సీతమ్ రీమేక్, హరీష్ శంకర్ సినిమాలు లైన్‌లో పెట్టాడు. మరి ఇలాంటి పరిస్తితుల్లో పరశురాంతో సినిమాకు పవన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా..లేడా..? అన్నది చూడాలంటున్నారు సినీ జనాలు. పవన్ కల్యాణ్ త్వరలోనే హరిహర వీరమల్లు నెక్ష్ షెడ్యూల్ షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నాడు.

# చంద్రముఖి సీక్వెల్‌లో



రజనీకాంత్ కథానాయకుడిగా నటించిన 'చంద్రముఖి' సినిమా అప్పట్లో సంచలనం సృష్టించింది. దక్షిణాది బాక్సాఫీస్ బరిలో రికార్డులను క్రియేట్ చేసింది. ప్రస్తుతం లారెన్స్ కథానాయకుడిగా దర్శకుడు పి.వాసు సీక్వెల్‌ను రూపొందిస్తున్నారు. ఇటీవలే రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. తాజా సమాచారం ప్రకారం ఈ సీక్వెల్‌లో కాజల్ అగర్వాల్ కథానాయికగా నటించనుందని తెలిసింది. చంద్రముఖిలో జ్యోతిక పాత్ర మంచి గుర్తింపు దక్కించుకోవడంతో సీక్వెల్‌లో నటించడానికి కాజల్ అగర్వాల్ ఆసక్తిగా ఉందని చెబుతున్నారు. సీక్వెల్‌లో కథ, కథనాలు ఎక్కువగా నాయిక పాత్ర చుట్టే సాగుతాయని, అభినయపరంగా కూడా మంచి ప్రాధాన్యత ఉంటుందని అంటున్నారు. ఈ నేపథ్యంలో కాజల్ అగర్వాల్ సీక్వెల్‌లో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిసింది. దాదాపు ఎనిమిది నెలల విరామం తర్వాత కాజల్ సెట్స్‌మీద అడుగుపెట్టబోతున్నది. కమల్‌హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందిస్తున్న 'ఇండియన్-2' ద్వారా కాజల్ అగర్వాల్ ఇండస్ట్రీలోకి పునరాగమనం చేయబోతున్నది.



# క్రేజీఫెలో అందరికి నచ్చుతాడు

'క్రేజీఫెలో' చిత్రంలో నా పాత్ర చాలా వైవిధ్యంగా వుంటుంది. తొందరపాటు క్యారెక్టర్. చెప్పింది పూర్తిగా వినకుండా కష్టాలు కొని తెచ్చుకునే పాత్ర. నా పాత్రలోని స్వభావం అందరికి ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది' అన్నారు ఆది సాయికుమార్. ఆయన నటించిన తాజా చిత్రం 'క్రేజీఫెలో'. ఫణికృష్ణ సిరికి దర్శకుడు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కేకే రాధామోహన్ నిర్మించారు. నేడు విడుదల కానుంది. ఆది సాయికుమార్ మాట్లాడుతూ 'లవ్‌లీ, ప్రేమకావాలి తరహాలో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ ఇది. ఈ చిత్రం కోసం బరువు కూడా తగ్గాను. సినిమా చూసిన ప్రతి ఒక్కరికి మంచి ఎంటర్‌టైనింగ్ సినిమా చూశామనే భావన కలుగుతుంది. చూసిన వాళ్లు పదిమందికి చెబుతారు. ఇక నుంచి సినిమాల విషయంలో సెలెక్టివ్‌గా వుండాలని, కథలను జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలని నిర్ణయించుకున్నాను. ప్రస్తుతం 'టాప్‌గేర్' అనే థ్రిల్లర్‌తో పాటు మరో క్రైమ్ థ్రిల్లర్‌ను చేస్తున్నాను. పులి-మేక వెబ్‌సీరిస్‌లో కూడా నటిస్తున్నాను' అన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038